Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 143 పేజీలు 8 వెల : 5 శుక్రవారం 21 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉత్తేజిత తెలుగు దినపత్రికకు మరియు UV9 కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



ఉత్తేజిత దినపత్రిక UV9

Contact : 94401 40418, 63038 17489



## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

పోచారం, అరికెపూడిలతో ముగింపు

దానం, కడియంలకు మరోమారు నోటీసులు

2లో..



2లో..

గవర్నర్లు, రాష్ట్రపతికి గడువు

## విధించలేం

గవర్నర్లకు మూడు అంశాల్లోనే నిర్ణయం

సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక తీర్పు



2లో..

బీహార్ సిఎంగా నితీశ్ ప్రమాణం

27మంది మంత్రులు కూడా ప్రమాణం

ప్రమాణం చేయించిన గవర్నర్

హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు

## నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన ఎన్డీయే సర్కార్

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది.





# దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డిలు మావద్ద లేరు

**హైకోర్టుకు తెలిపిన పోలీసులు**

అమరావతి:మావోయిస్టు నాయకులు దేవజీ, మల్లా రాజిరెడ్డి కోర్టులో హాజరు పర్చాల్సిందిగా కోరుతూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో పిటిషనర్లు చేసిన అభ్యర్థనపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ విచారణలో భాగంగా, దేవజీ, మల్లా రాజిరెడ్డి తమ అదుపులో లేరని పోలీసులు హైకోర్టుకు సమర్పించిన నివేదికలో పేర్కొన్నాయి. అలాగే, అరెస్ట్ చేసిన మావోయిస్టులను సంబంధిత మేజిస్ట్రేట్ ఎదుట నియమిత విధానంలోనే హాజరుపర్చినట్లు కూడా పోలీసులు వివరణ ఇచ్చారు. అయితే, మావోయిస్టు నేతలు తమ అదుపులో ఉన్నారని పోలీసులు ముందుగా ప్రెస్ స్టేట్మెంట్ రిలీజ్ చేశారని పిటిషనర్ వాదించారు. దీనిపై స్పందించిన పిటిషనర్ తరఫు న్యాయవాది, ఆ ప్రెస్ స్టేట్మెంట్‌ను కోర్టు ముందు సమర్పిస్తామని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో, మావోయిస్టులు పోలీసుల ఆధీనంలోనే ఉన్నారని నిరూపించే ఆధారాలను సమర్పించాలని పిటిషనర్లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసుపై తదుపరి విచారణను శుక్రవారం నాటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.



## 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం

హైదరాబాద్: కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. గతంలో కమలాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును గురువారం నాడు హైకోర్టు కొట్టేసింది. 2023లో 10వ తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై ఈ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇందులో బండి సంజయ్ పేరును ప్రధాన నిందితుడిగా కమలాపురం పోలీసులు చేర్చారు. రాజకీయ కక్షల కారణంగానే ఈ కేసు నమోదు చేశారని హైకోర్టుకు బండి సంజయ్ న్యాయవాది తెలిపారు. కేసు నమోదులో సరైన సెక్షన్లు కానీ.. దర్యాప్తులో పూర్తి వివరాలు కానీ లేవని హైకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది.



2లో..

## తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

తిరుచానూరులో పద్మవాతి అమ్మవారి దర్శనం

నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము



2లో..

## ఆపరేషన్ సంభవ్ సక్సెస్

ఇది ఇకముందూ కొనసాగుతుంది

రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన

స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి



# స్థానిక సమస్యల పరిష్కారానికి హామీ

**కుప్పం ప్రజలకు అండగా ఉంటా**

**రెండ్రోజుల పర్యటనలో నారా భువనేశ్వరి**

కుప్పం: కుప్పం నియోజకవర్గ ప్రజలకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ భవన్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి భరోసా ఇచ్చారు. కుప్పంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గురువారం శాంతిపురంలోని తన నివాసంలో నారా భువనేశ్వరి గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నారా భువనేశ్వరిని కలిశారు. స్వచ్ఛ భారత్ అవార్డులు గెలుచుకున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆమె అభినందించారు. దయాళ్ శ్రవణ్ ఫౌండేషన్ స్పాన్సర్ చేసిన వినికిడి పరికరాలను పంపిణీ చేశారు.అనంతరం డీకే పల్లి వద్ద కృష్ణా జలాలకు ఆమె జలహారతి ఇచ్చారు. అంతకు ముందు గంగమ్మ ఆలయంలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కృష్ణమ్మకు చీర సారె అందించడం తన పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు. కుప్పంలో ఇలా శ్రీశైలం నుంచి వచ్చిన కృష్ణా జలాలను చూడడం తన జన్మలో మర్చిపోలేని అనుభూతిని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళలు తరలి వచ్చారు. కుప్పంలో నారా భువనేశ్వరి నాలుగు రోజుల పాటు పర్యటించ నున్నారు.



2లో..

## తుపాను హెచ్చరికల నేపథ్యం

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా

క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్



**ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి**

**హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు.



2లో..

## కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

## దేశవ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ



హైదరాబాద్: దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గురువారం ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తుపాను హెచ్చరికల నేపథ్యం

గుంటూరు: తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్ల వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం
కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకుని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇవ్వడంతో ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం ధాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండీ తులసి, తాడేపల్లి తహసీల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

హైదరాబాద్ : టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవి సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవి సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవి సుబ్బారెడ్డిని విచారించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేపై విచారణ

హైదరాబాద్: సుప్రీం మరో నాలుగు వారాల గడువు ఇవ్వడంతో పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న 10 మంది ఎమ్మెల్యేలకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ నోటీసులు జారీ చేశారు. గురువారం పోచారం శ్రీనివాసరెడ్డి, అరికెపూడి గాంధీలను విచారించారు. పదిమందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రం ఇప్పటి వరకు అఫిడవిట్‌లు దాఖలు చేయని పరిస్థితి. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి.. స్పీకర్ నోటీసులకు స్పందించని విషయం తెలిసిందే. దీంతో వారిరువురికి స్పీకర్ మరోసారి నోటీసులు జారీ చేశారు. అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇక.. పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కుంటున్న ఎమ్మెల్యేల విచారణ గురువారంతో ముగిసింది. కేసు విచారణ ఆలస్యంపై సుప్రీం సీరియస్ అవడంతో పాటు నాలుగు వారాలు గడువు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణలో వేగం పెంచాలని అసెంబ్లీ స్పీకర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండో విడత విచారణలో భాగంగా నలుగురు ఎమ్మెల్యేలను విచారణకు పిలిచారు. ఉదయం ఎమ్మెల్యేల విచారణ మొదలైంది. పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ జగదీశ్ రెడ్డి కేసును స్పీకర్ విచారించారు. ఇరు వర్గాల వాదనలను స్పీకర్ విన్నారు. అలాగే మధ్యాహ్నం అరికెపూడి గాంధీ వర్సెస్ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కేసు విచారించారు. వీరి విచారణతో మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తి అవుతుంది. మరోవైపు ఎమ్మెల్యే దానం నాగేందర్ ఢిల్లీ వెళ్లారు. ఏఐసీసీ పెద్దలను కలవనున్నారు.

# నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన ఎన్డీయే సర్కార్



పాట్నా: బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి గడవు విధించలేం



న్యూఢిల్లీ: గవర్నర్,రాష్ట్రపతి అధికారాలపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. పెండింగ్ బిల్లుల ఆమోదానికి సంబంధించిన అంశంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించటం తగదని స్పష్టం చేసింది. కారణం చెప్పకుండా గవర్నర్‌లు బిల్లులను వెనక్కి పంపలేరని తెలిపింది. బిల్లును నిరవధికంగా నిలిపివేసే అధికారం గవర్నర్‌కు లేదని కూడా తేల్చి చెప్పింది. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి పంపితేనే రాష్ట్రపతి చర్యలు తీసుకోగలరని చెప్పింది. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్‌కు విచక్షణాధికారం ఉందని వెల్లడించింది. తన ముందుకు వచ్చిన బిల్లులను గవర్నర్ రాష్ట్రపతికి పంపడం, అభిప్రాయాలతో తిరిగి పంపడం, బిల్లును పరిశీలించి సూచనలు ఇవ్వడం వంటివి మాత్రమే చేస్తారని తెలిపింది. రాష్ట్ర పరిపాలనలో తుది అధికారం ఎన్నుకోబడిన మంత్రివర్గానిదేనని స్పష్టం చేసింది. ఒక రాష్ట్రంలో రెండు ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉండవని, ప్రభుత్వం ఒక్కటే ప్రధాన నిర్ణయాధికారి అని తేల్చి చెప్పింది. రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపిన బిల్లులకు ఆమోదం తెలిపే విషయంలో న్యాయస్థానం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించటంపై ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌పై స్పందిస్తూ సుప్రీంకోర్టు ఈ తీర్పును వెలువరించింది. రాష్టర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్మ సంధించిన ప్రశ్నలపై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది. గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. బిల్లులకు సమ్మతి తెలియజేయడం, కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం, బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం. ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదని అభిప్రాయపడ్డారు. గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది. నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తెలిపారు. గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు. శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది.

# రాజకీయమంటే హంగామా చేయడమా !



ఖరాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయి. నేరచరిత్ర ఉన్నవారు కూడా హంగామా చేస్తున్నారు. కోర్టులో కేసుకు హాజరు కావడం కోసం హంగామా చేయడం దారుణం కాక మరోటి కాదు. దానికోసం పోలీసులు హైరానా పడడం, భారీగా బందోబస్తు ఏర్పాటు చేయడం పరిపాటిగా మారింది. వీరికోసం ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ సిబ్బంది సమయాన్ని, శక్తిని వృధా చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో సిబిఐ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చిన జగన్ యధావిధిగా తన మార్క్ హంగామాతో వచ్చారు. పదినిముషాల పాటు కోర్టులో హాజరు కావడానికి మందీబార్బలంతో రావడం, ఇతరులకు అసౌకర్యం కలిగించడం, ఆయన గారి కోసం పోలీసులు నానా హడావిడి చేయడం, రక్షణ కోసం అంటూ జనాన్ని రోడ్డుమీది నుంచి తరిమెయ్యడం లాంటివి చూశాం. గరువారం హైదరాబాద్‌లో జగన్ చేసిన హంగామా చూశాక ఇలాంటి నేతలను ఎన్నకుందుకు ప్రజలు సిగ్గుపడాలి. మన ఓట్లతో వీరు ఊరేగడమేంటని ఆలోచన చేయాలి. జగన్ ఎన్నికయ్యాక ఇప్పటి వరకు అసెంబ్లీకి రావడం లేదు. అలాగే ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే వస్తానని మొండి కేశారు. ఇక విశాఖ వచ్చినా, గుంటూరుకు వెళ్లినా ఇదే రకంగా హంగామా చేశారు. ఆయన ర్యాలీగా వచ్చే తోవలో ప్రాణాలు పోగ్గొట్టుకుంటే మాకేంది అన్న రీతిలో జగన్ అహంకారంగా సాగుతున్నారు. ఇకపోతే గతంలో కెటిఆర్ కూడా ఒకటి రెండు సందర్భాల్లో ఇలాగే చేశారు. ఇ- కార్ రేసులో విచారణకు వచ్చినప్పుడు, మరో సందర్భంలో ఇలా చేశారు. భారీ కాన్వాయ్‌లతో రావడం, హంగామా చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. కోర్టులు ఆంక్షలు విధిస్తే తప్ప వీరు ర్యాలీలు ఆపేలా లేరు. కనీసం కోర్టుకు విచారణకోసం వచ్చే సందర్భంలో అయినా కోర్టులే ఆంక్షలు విధిస్తే మంచిందని ప్రజలు కోరుకుంటున్నారు. అధికారంలో ఉండగా అడ్డదిడ్డంగా సంపాదించడం, ప్రజలను పురుగుల్లా చూడడం, ఓట్ల కోసం దండాలు పెట్టడం, పీఠమెక్కగానే హంగామాలు చేయడం భారత రాజకీయాల్లో పరిపాటిగా మారింది. ప్రజలే దీనిగురించి ఆలోచించాలి. ఇలాంటి వారిని రాజకీయాలకు దూరం పెట్టాలి. అధికారంలో ఉంటే తమంత గొప్పవారు లేరని భావించడం,అధికారం పోయాక, అధికారంలో ఉన్నవారిని విమర్శించడం ఇప్పుడు కొత్త తరం రాజకీయాలు చూస్తున్నాం. ప్రత్యర్థులను వేధించడమే అధికారం పరమావధి అన్నట్టుగా తెలుగునాట రాజకీయాలను మార్చిన ఘనత కేసీఆర్, జగన్‌రెడ్డిలకు దక్కింది. ఓటుకునోటు కేసులో పట్టుకుని జైలులో వేసిన రేవంత్‌రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి కావడాన్ని కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావులు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ కారణంగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేటీఆర్,హరీష్ రావులు ఒంటికాలి మీద లేస్తున్నారు. అసభ్యంగా వాడు, వీడు అని సంబోధిస్తున్నారు. జగన్ కూడా అప్పుడే ఎపిలో అంతా అయిపోయిందన్న భావనలో మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం దారుణంగా ఉందని రంకెలు వేస్తున్నారు. ఇలాంటి జగన్,కేసీఆర్‌లనే ప్రజలు మట్టికరిపించారని మరచి మాట్లాడుతున్నారు. ఇకపోతే ఏం జరుగుతుందో తెలుసుకోకుండా అటు జగన్, ఇటు కెటిఆర్ అర్జంటుగా గద్దెమీద ఊర్పోవాలన్న తొందరలో ఏదిపడితే అది మాట్లాడేస్తున్నారు. సోషల్ మీడియాలో ఎవరు పడితే వాళ్లు, ఏదిపడితే అది వాగుతున్నారు. తమచేతిలో సోషల్ మీడియా ఉందన్న గర్వంతో ఇష్టానుసారం పోస్టులు పెడుతున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత వీరిద్దరూ సోషల్ మీడియాపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. బలమైన సోషల్ మీడియా సైన్యాన్ని ఏర్పాటు చేసుకుంటే ఎన్నికల్లో గెలిచిపోవచ్చునని, అలా లేనందునే గత ఎన్నికల్లో ఓడిపోయా మని కేటీఆర్ గతంలో ఓ సందర్భంలో అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌కు బలమైన సోషల్ మీడియా సైన్యం ఉండి కూడా గత ఎన్నికల్లో ఓటమిని తప్పించుకోలేదు. తాను చేసిందంతా ప్రజల మంచికోసమే అన్న
భ్రమలో బటన్ నొక్కుతూ పోయారు. ఇప్పుడేమో ర్యాలీలు, హంగామాలతో మళ్లీ తన ప్రతాపం చాటుతున్నారు. ప్రజల్ని తక్కువ అంచనా వేయడం వల్లే తాము ఓడిపోయామని ఈ రెండు పార్టీల వాళ్లు ఇంకా గుర్తించడం లేదు. తాము అధికారంలో ఉంటే అంతా సవ్యంగా ఉందని, ఇతరులు అధికారంలో ఉంటే సర్వనాశనం అయిపోతోందని ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్ భావిస్తున్నారు. కెసిఆర్ ఉన్నప్పుడే తెలంగాణ బాగుండేదని, ఇప్పుడు ప్రమాదంలో పడిందని కెటిఆర్ నిరంతరంగా ప్రచారం చేయించు కుంటున్నారు. జగన్ అనుయాయులు కూడా ఇదే తరహాలో మీడియా సమావేశాలు పెట్టివాపోతున్నారు. మధ్యలో తెలంగాణ సెంటిమెంట్‌తో బిఆర్ఎస్ నేతలు మళ్లీ తమ రాజకీయ
పాచికలు వేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత కూడా కొంత కాలంపాటు ఇదే సెంటిమెంట్‌ను రగిలించి బీఆర్ఎస్ రాజకీయంగా లాభపడింది. అధికారం పోవడంతో ఈ ఇద్దరు నేతలు సొంత మీడియాలో అసత్య కథనాలు, అబద్దాలను ప్రచారం చేసుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎవరేమిటో తెలుసు. అందుకే జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్ బోల్తాపడింది. బిజెపి కూడా అతిగా ఊహించుకుని బొక్కబోర్లా పడింది. ఇవన్నీ ఒక ఎత్తయితే హంగామా రాజకీయాలను రాజకీయ పార్టీల నేతలు మానుకోవాలి. ప్రజలను పరామర్శించ డానికి హంగామా అవసరం లేదు. కోర్టుకు హాజరయినప్పుడు కూడా మందీమార్బలంతో ర్యాలీలు అవసరం లేదు. ఈ విషయాలు అన్ని పార్టీలకు అవసరం. అధికారంలో ఉన్నా, లేకపోయిన పార్టీలు ఈ సూత్రాన్ని పాటించాలి. తమ బలప్రదర్శన కోసం ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దు. తమను ఆదరించి అక్కున చేర్చుకున్న వాళ్లే ఎన్నికల్లో ఎందుకు తిరస్కరించారో ఓడిన ప్రతి నాయకుడు తెలుసుకోవాలి. గుణపాఠం నేర్చుకోవాలి. ఓడిపోతే ఎదుటి పార్టీ వారిపై నెపం నెట్టి తప్పించుకోవడం రాజకీయ లక్షణం కాదని గుర్తించాలి. తెలంగాణలో తమకు తిరుగులేదని భావించిన బీఆర్ఎస్‌కు ఈ దుస్థితి ఎందుకు ఏర్పడిందో, ఎపిలో బటన్లు నొక్కినా ఎందుకు ప్రజలు తిరస్కరించారో గుర్తించి దిద్దుబాటు చర్యలు తీసుకొంటేనే ఈ రెండు పార్టీలకు మనుగడ ఉంటుంది. అహంకారపూరిత పోకడలను సమాజం హర్షించదని ప్రతి రాజకీయ నేతా గుర్తించాలి.

# తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

తిరుమల:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

# ఢిల్లీ ఎర్రకోట పేలుళ్ల ఘటన

**శ్రీనగర్‌లో మరో నలుగురిని అరెస్ట్ చేసిన ఎన్ఐఎ**

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన పేలుళ్లతో సంబంధం ఉన్న మరో నలుగురు నిందితులను ఎన్ఐఎ పట్టుకుంది. గురువారం శ్రీనగర్‌లో వీరిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ దాడితో సంబంధం ఉన్న మొత్తం అరెస్టులు 6కి పెరిగాయి. నవంబర్ 10న ఢిల్లీలోని ఎర్రకోట దగ్గర జరిగిన పేలుడు ఘటనపై జాతీయ దర్యాప్తు సంస్థ ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తోన్న సంగతి తెలిసిందే. జిల్లా సెషన్స్ జడ్జి, పాటియాలా హౌస్ కోర్టు జారీ చేసిన ఆర్డర్ల మేరకు నలుగురు నిందితులను జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో అదుపులోకి తీసుకున్నారు. వారిని జమ్మూ కాశ్మీర్‌లోని పుల్వామాకు చెందిన డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనై, జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌కు చెందిన డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్, ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్ ఇంకా, జమ్మూ కాశ్మీర్‌లోని షోపియన్‌కు చెందిన ముఫ్తీ ఇర్ఫాన్ అహ్మద్ వాగేగా గుర్తించారు. వీరందరూ ఢిల్లీ బ్లాస్ట్ లో ముఖ్యమైన పాత్ర పోషించారని దర్యాప్తు ఏజెన్సీ చెబుతోంది. టీవల ఈ కేసుకు సంబంధించి ఇద్దరు నిందితులను ఎన్ఐఏ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. పేలుడుకు ఉపయోగించిన కారు ఎవరి పేరున రిజిస్టర్ అయిందో అతనైన(అమీర్ రషీద్ అలీ)ని, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదికి సాంకేతిక సహాయం అందించిన డానిష్ అలియాస్ జాసిర్ బిలాల్ వాని లను ఔఎం అదుపులోకి తీసుకుంది. ఈ కేసులో పూర్తి కుట్రను వెలికితీసే ప్రయత్నాలలో భాగంగా వీరిద్దరినీ ఇంటరాగేట్ చేస్తోంది.కాగా, ఈ పేలుడు ఘటన జరిగిన వెంటనే కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దీనిపై దర్యాప్తును ఎన్ఐఏ కి అప్పగించింది. దాడికి కారణమైన గ్రూపులోని ప్రతి సభ్యుడిని గుర్తించి అరెస్టు చేయడానికి ఏజెన్సీ వివిధ రాష్ట్ర పోలీసు దళాలతో కలిసి పనిచేస్తోంది. నవంబర్ 10న ఢిల్లీలోని నేతాజీ సుభాష్ మార్గ్‌లో ముష్కరమూకలు జరిపిన పేలుడులో 15 మంది మరణించారు.

# కోర్టుకు వెళ్లేందుకు ఇంత హంగామానా?

**జగన్ తీరుపై మండిపడ్డ టిడిపి నేత బుద్ధా వెంకన్న**

అమరావతి:కోర్టుకు వెళ్తూ పెళ్లి పీటలు ఎక్కే వాడిలా బిల్డప్ ఇస్తూ జగన్ కోర్టు బోనులోకి వెళ్లారంటూ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు సిగ్గు శరం ఉందో లేదో అర్థం కావడం లేదని మండిపడ్డారు. 12 ఏళ్లుగా బెయిల్ మీద ఉండి రాష్ట్రాన్ని రాక్షస పాలనతో విధ్వంసం చేశారని విమర్శించారు. ఈమేరకు వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న మరోసారి ధ్వజమెత్తారు. బిహార్ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి పేదలకు సేవ చేసే నాయకులు వెళ్లారని... జగన్ తప్పులు చేశారు కాబట్టి కోర్టులో ఉన్నారని.. ఇదే దేవుడి స్క్రిప్ట్ అని అన్నారు. 2020లో సీఎంగా నాంపల్లి కోర్టులో హాజరు అయ్యారని.. ఈరోజు పులివెందుల ఎమ్మెల్యేగా హాజరు కావడం నిజమైన స్క్రిప్ట్ అంటూ దుయ్యబట్టారు. ఇప్పటివరకు న్యాయస్థానాలకు రాకుండా కుంటి సాకులతో వాయిదాలు వేయించారని మండిపడ్డారు. ప్రజల కోసం వచ్చినట్లు రూట్ మ్యాప్‌లు ఇచ్చి కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదమన్నారు. కోర్టుకు వచ్చే టైమ్ కూడా జగనే చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. న్యాయవ్యవస్థనూ జగన్ అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌లా చంద్రబాబు ఎప్పుడూ అవినీతి కేసులుపై జైలుకు వెళ్లలేదన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే 110 దేశాల్లో ఆయన కోసం ఆందోళనలు చేశారని... అదీ బాబు ట్రాక్ అంటూ చెప్పుకొచ్చారు. జగన్ సీఎంగా ఉన్నా, ప్రతిపక్షంగా ఉన్నా, ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తులు బెయిల్ మీద ఉండటం ప్రమాదకరమని.. తన మాటను సుమోటోగా తీసుకుని జగన్‌కు బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేవుడిపై నమ్మకం ఉంటే జగన్ చేసిన తప్పులు ఒప్పుకుని జైలుకు వెళ్లాలన్నారు. కోర్టుల వద్ద కేరింతల సంస్కృతి ఎక్కడా చూడలేదని తెలిపారు. న్యాయ వ్యవస్థనూ భయభ్రాంతులకు గురిచేసే కుట్ర ఇది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జగన్ కులమతాల మధ్య చిచ్చు పెట్టి విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. చెన్నారెడ్డి సీఎంగా ఉన్నప్పుడు మత ఘర్షణలు చేయించిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డిది... ఇప్పుడు అదే మాదిరిగా జగన్ వ్యవహరిస్తున్నారంటూ బుద్దా వెంకన్న విరుచుకుపడ్డారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

రంపచోడవరం: ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైపిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. ఃూగా.. రెండు రోజుల క్రితం
అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.



# భారత్‌కు ఘోర పరాజయం..!

**2-1తో భారత్-ఏ జట్టు సిరీస్ కైవసం**



సౌతాఫ్రికా-ఏతో అనధికార మూడు వన్డేల సిరీస్‌లో భారత్-ఏకు ఘోర పరాజయం ఎదురైంది. రాజ్‌కోట్ వేదికగా బుధవారం జరిగిన ఆఖరి మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని భారత్-ఏ జట్టు 72 పరుగుల తేడాతో చిత్తయ్యింది. ఈ మ్యాచ్‌లో ఓడినా ఈ సిరీస్‌ను భారత్-ఏ జట్టు 2-1తో కైవసం చేసుకుంది. ఆఖరి అనధికార వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా-ఏ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 325 పరుగుల భారీ స్కోర్ చేసింది. లుహాన్ డ్రీ ప్రిటోరియస్(98 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 123), రివల్డో మూన్‌సమీ(130 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 107) సెంచరీలతో రాణించారు. భారత్-ఏ బౌలర్లలో ఖలీల్ అహ్మద్, ప్రసిధ్ కృష్ణ, హర్షిత్ రాణా రెండేసి వికెట్లు తీసారు.అనంతరం భారత్ 49.1 ఓవర్లలో 252 పరుగులకు ఆలౌటైంది. ఆయుష్ బదోని(66 బంతుల్లో 8 ఫోర్లతో 66), ఇషాన్ కిషన్(67 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీలతో రాణించగా మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. కెప్టెన్ తిలక్ వర్మ(11), అభిషేక్ శర్మ(11), రుతురాజ్ గైక్వాడ్(25) దారుణంగా విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో పీటర్(4/48) నాలుగు వికెట్లు తీయగా.. మోరెకి(2/56) రెండు వికెట్లు పడగొట్టాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు సన్నాహకంగా ఈ మూడు అనధికార వన్డేలను నిర్వహించారు. ఈ టోర్నీలో రాణించిన ఆటగాళ్లకు భారత వన్డే జట్టులో చోటు దక్కే ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో రుతురాజ్ గైక్వాడ్ 117, 68 పరుగులతో రాణించాడు. అతనికి సౌతాఫ్రికాతో జరిగే వన్డే సిరీస్‌లో అవకాశం దక్కవచ్చు. ఈ మూడు వన్డేల్లో తిలక్ వర్మ, అభిషేక్ శర్మ తీవ్రంగా నిరాశపర్చారు.

## సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు దూరంగా హార్దిక్, బుమ్రా

వచ్చే ఏడాది జరగబోయే టీ20 ప్రపంచ కప్ 2026 టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో ఆసియా కప్ సమయంలో తొడ కండరాల గాయం నుంచి కోలుకుంటున్న ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా, నవంబర్ 30 నుంచి సౌతాఫ్రికాతో జరిగే వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశం ఉంది. ప్రస్తుతం అతను కేవలం టీ20 ఫార్మాట్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా వర్క్ లోడ్ తగ్గించుకునే ఉద్దేశంతో ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి తీసుకునే అవకాశం ఉంది. సెప్టెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ టీ20 ఫైనల్‌కు ముందు హార్దిక్ పాండ్యా తొడ కండరాల గాయానికి గురయ్యాడు. ప్రస్తుతం అతను నేషనల్ క్రికెట్ అకాడమీలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో తన ప్లేయింగ్‌కు తిరిగి వచ్చే ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. బీసీసీఐ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. హార్దిక్ ఇప్పుడిప్పుడే గాయం నుంచి కోలుకుంటున్నందున, ఒకేసారి 50 ఓవర్ల మ్యాచ్‌లు ఆడటం రిస్క్ అవుతుంది. అందుకే టీ20 ప్రపంచ కప్ వరకు బీసీసీఐ మెడికల్ టీమ్, హార్దిక్ ఇద్దరూ కలిసి టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లపై మాత్రమే దృష్టి సారించాలని నిర్ణయించుకున్నారు. ఫాస్ట్ బౌలర్ల వర్క్ లోడ్ నిర్వహించే ప్రణాళికలో భాగంగా, జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా సౌతాఫ్రికా వన్డే సిరీస్ నుంచి విశ్రాంతి ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌కు టీ20 ప్రపంచ కప్ 2026 సన్నాహకాలలో అంతగా ప్రాధాన్యత ఉండకపోవచ్చనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాబట్టి సౌతాఫ్రికా వన్డే సిరీస్‌కు సీనియర్ ఆటగాళ్లు దూరం కావడంతో యువ ఆటగాళ్లకు అవకాశం దక్కే అవకాశం ఉంది. గాయం నుంచి కోలుకున్న తర్వాత, హార్దిక్ పాండ్యా ముందుగా బరోడా తరఫున సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకునే అవకాశం ఉంది. ఆ తర్వాత అతను ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా సౌతాఫ్రికా, న్యూజిలాండ్‌తో జరగబోయే టీ20 ఇంటర్నేషనల్ సిరీస్‌లలో పాల్గొంటాడు. 2026లో జరగబోయే టీ20 ప్రపంచ కప్ వరకు 50 ఓవర్ల క్రికెట్‌కు పెద్దగా ప్రాధాన్యత ఉండదు.



# భారత్, సౌత్ ఆఫ్రికా మధ్య రెండవ టెస్ట్



నవంబర్ 22న గౌహతిలో ప్రారంభం కానుంది. అంతకుముందు టీమిండియాకు పెద్ద ఎదురుదెబ్బ తగిలే అవకాశం ఉంది. ఈ టెస్టులో టీమ్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆడటం దాదాపుగా కష్టమని తెలుస్తోంది. కోల్‌కతా టెస్టు సందర్భంగా అతనికి నెక్ స్ప్యాజమ్ వచ్చింది. దీని వల్ల గిల్ ఆసుపత్రిలో కూడా చేరాడు. తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్ లో బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్ గా వెళ్లిపోయిన గిల్ రెండో ఇన్నింగ్స్ లో బ్యాటింగ్‌కు దిగలేదు. ఇప్పుడు గిల్ నవంబర్ 18న ఈడెన్ గార్డెన్స్ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదు. కెప్టెన్ కోలుకోవడానికి ఇంకా 5 నుండి 7 రోజులు పట్టవచ్చని తెలుస్తోంది. గిల్ కోలుకుంటున్నాడని తెలిపిన బోర్డు.. రెండో టెస్టులో ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుత సమాచారం ప్రకారం, శుభ్‌మన్ గిల్ జట్టుతో గౌహతికి వెళ్తాడు అని బీసీసీఐ తెలిపింది. కానీ జట్టుతో పాటు గౌహతికి వెళ్లినా కూడా రెండో టెస్టులో గిల్ ఆడకపోవచ్చు. తనకు ఇప్పుడు విశ్రాంతి అవసరం. రెండో టెస్టులో గిల్ ఆడటంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని బోర్డు పేర్కొంది. గిల్ ఆడకపోతే, రిషబ్ పంత్ రెండో టెస్టులో కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. టీమ్ మేనేజ్‌మెంట్ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకుంటుంది. అయితే భారత్ ప్లేయింగ్ %XI%లో పెద్ద మార్పులు చేసేందుకు సిద్ధంగా ఉందని సంకేతాలు స్పష్టంగా ఉన్నాయి. యువ ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని అధికారికంగా టెస్ట్ జట్టులోకి చేర్చుకుంది. ఈడెన్ గార్డెన్స్ టెస్టుకు ముందు నితీష్ ను రిలీజ్ చేసింది. తద్వారా అతను ఇండియా %ఌా% జట్టులో భాగం అయ్యాడు. గౌహతి టెస్టులో గిల్ అందుబాటులో ఉండటం అనుమానంగా మారడంతో సెలెక్టర్లు లవెంటనే నితిష్ రెడ్డిని తిరిగి పిలిపించారు. నవంబర్ 18న జట్టు ప్రత్యామ్నాయ శిక్షణా శిబిరంలో నితిష్ రెడ్డి పాల్గొన్నాడు.

# చరిత్ర సృష్టించిన డారిల్ మిచెల్



వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా రికార్డు అంతర్జాతీయ క్రికెట్ మండలి బుధవారం మధ్యాహ్నం వన్డే, టెస్టు ఫార్మాట్‌లకు సంబంధించిన తాజా ఆటగాళ్ల ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. ఈ ర్యాంకింగ్స్‌లో ఒక చారిత్రక మార్పు జరిగింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ మూడు వారాల పాటు కొనసాగిన నంబర్-1 వన్డే బ్యాటర్ స్థానాన్ని కోల్పోయాడు. న్యూజిలాండ్‌కు చెందిన డాషింగ్ బ్యాట్స్‌మెన్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడంతో 46 ఏళ్ల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక ఆటగాడు వన్డేల్లో నంబర్-1 బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు టెస్టు బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మాత్రం టీమిండియా స్టార్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు.న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్, వెస్టిండీస్‌తో నవంబర్ 16న జరిగిన మొదటి వన్డే మ్యాచ్‌లో 119 పరుగుల అద్భుతమైన సెంచరీతో అదరగొట్టాడు. ఈ ప్రదర్శన అతనికి ర్యాంకింగ్స్‌లో భారీగా కలిసొచ్చింది. మిచెల్ ఏకంగా నంబర్-1 స్థానానికి చేరుకోవడం ద్వారా 1979లో గ్లెన్ టర్నర్ తర్వాత ఈ ఘనత సాధించిన తొలి న్యూజిలాండ్ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. దురదృష్టవశాత్తు, మిచెల్ నడుము నొప్పి కారణంగా ఈ సిరీస్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. మరోవైపు, పాకిస్తాన్ కెప్టెన్ బాబర్ ఆజం శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 102 పరుగులు చేయడం వలన, ఆరు స్థానానికి చేరుకోగా, మహ్మద్ రిజ్వాన్ 22వ స్థానానికి, ఫఖర్ జమాన్ 26వ స్థానానికి ఎగబాకారు.వన్డే ఫార్మాట్‌లో బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన స్పిన్ మాంత్రికుడు రషీద్ ఖాన్ తన నంబర్-1 స్థానాన్ని కొనసాగించాడు. పాకిస్తాన్ లెగ్ స్పిన్నర్ అబ్రార్ అహ్మద్ శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 3 వికెట్లు పడగొట్టి 11 స్థానాలు ఎగబాకి ఏకంగా 9వ స్థానానికి చేరుకున్నాడు.

అలాగే, పాకిస్తాన్ పేసర్ హారిస్ రవూఫ్ 5 స్థానాలు మెరుగుపరుచుకుని 23వ స్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌కు చెందిన జాయ్‌డెన్ సీల్స్, రోస్టన్ చేజ్ కూడా ర్యాంకింగ్స్‌లో మెరుగుదల సాధించారు.టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా మొత్తం 6 వికెట్లు పడగొట్టడం వలన ఈ స్థానం పదిలమైంది. భారత స్పిన్నర్లలో కూడా మంచి పురోగతి కనిపించింది. కుల్‌దీప్ యాదవ్ రెండు స్థానాలు పైకి వచ్చి తన కెరీర్‌లో అత్యుత్తమంగా 13వ స్థానాన్ని చేరుకోగా, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా నాలుగు స్థానాలు ఎగబాకి 15వ స్థానంలో ఉన్నాడు. సౌతాఫ్రికా ఆఫ్ స్పిన్నర్ సైమన్ హార్మర్ ఈడెన్ గార్డెన్స్‌లో 8 వికెట్లు తీయడంతో 20 స్థానాలు పైకి వచ్చి 24వ స్థానంలో నిలిచాడు.

# 66 బంతుల్లో షాయ్ హెూప్ సెంచరీ



న్యూజిలాండ్‌పై షాయ్ హెూప్ అద్భుతమైన సెంచరీ చేశాడు. ధోని మాదిరిగా సిక్స్ కొట్టి సెంచరీ పూర్తి చేశాడు. హెూప్ 66 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. ఇక్కడ ఆసక్తికరమైన విషయమేమిటంటే.. హెూప్ తన సెంచరీని వెస్టిండీస్ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సాధించాడు. ఇది అతడి వన్డే కెరీర్‌లో 19వ సెంచరీ కాగా.. షాయ్ హెూప్ కెప్టెన్సీ ఇన్నింగ్స్ కారణంగా వెస్టిండీస్ జట్టు 34 ఓవర్లలో 247 పరుగులు చేయగలిగింది.న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ జట్టు పేలవమైన ఆరంభాన్ని సాధించింది. 40 పరుగులలోపు రెండు వికెట్లు కోల్పోయారు. 86 పరుగులు చేరుకునే సమయానికి సగం జట్టు పెవిలియన్ చేరారు. అయితేనేం షాయ్ హెూప్ ఒక ఎండ్‌లో పాటుకుపోయాడు. ఈ క్రమంలోనే కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడటమే కాకుండా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో.. ఆ జట్టుపై తన తొలి %ూణ×% సెంచరీని కూడా నమోదు చేశాడు.షాయ్ హెూప్ 69 బంతుల్లో 13 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయంగా 109 పరుగులు చేశాడు. అతను 66 బంతుల్లో తన సెంచరీని చేరుకున్నాడు. ఈ సెంచరీతో హెూప్ వన్డే క్రికెట్‌లో 6000 పరుగులు పూర్తి చేశాడు.



# నంబర్ 1 స్థానం కోల్పోయిన రోహిత్ శర్మ

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మకి అంతర్జాతీయ క్రికెట్ మండలి తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో స్వల్ప షాక్ తగిలింది. కేవలం మూడు వారాల పాటు నంబర్-1 స్థానంలో కొనసాగిన రోహిత్ శర్మ, ఆ కిరీటాన్ని ఇప్పుడు కోల్పోయాడు. ఆస్ట్రేలియా పర్యటనలో హాఫ్ సెంచరీ, సెంచరీ ఇన్నింగ్స్‌ల ద్వారా నంబర్-1 స్థానానికి చేరుకున్న రోహిత్, తాజా ర్యాంకింగ్స్‌లో రెండో స్థానానికి పడిపోయాడు. అయితే రోహిత్ శర్మను వెనక్కి నెట్టిన ఆ న్యూజిలాండ్ బ్యాటర్, అతడి కంటే కేవలం ఒక్క పాయింట్ మాత్రమే ముందుండటం విశేషం. ఐసీసీ తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ మిడిల్ ఆర్డర్ బ్యాటర్ డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన మొదటి వన్డేలో మిచెల్ సెంచరీ (119 పరుగులు, 118 బంతులు) చేయడంతో, ఈ ప్రదర్శన అతడికి ర్యాంకింగ్‌లో బాగా కలిసొచ్చింది. అంతకుముందు మూడో స్థానంలో ఉన్న మిచెల్, ప్రస్తుతం 782 రేటింగ్ పాయింట్స్ తో నంబర్-1 స్థానాన్ని దక్కించుకున్నాడు. రోహిత్ శర్మ ఇప్పుడు 781 రేటింగ్ పాయింట్స్ తో రెండో స్థానానికి పడిపోయాడు. ఆఫ్ఘనిస్తాన్ ఆటగాడు ఇబ్రహీం జద్రాన్ మూడో స్థానంలో ఉన్నాడు. డారిల్ మిచెల్ అగ్రస్థానానికి చేరుకోవడం న్యూజిలాండ్ క్రికెట్ చరిత్రలో ఒక అరుదైన రికార్డు. ఎందుకంటే సుమారు 47 సంవత్సరాల తర్వాత న్యూజిలాండ్‌కు చెందిన ఒక బ్యాటర్ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్-1 స్థానాన్ని దక్కించుకోవడం ఇదే తొలిసారి. ఇంతకుముందు 1979 సంవత్సరంలో గ్లెన్ టర్నర్ నంబర్-1 వన్డే బ్యాటర్‌గా నిలిచాడు. డారిల్ మిచెల్ ఈ ఏడాది (2025) అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఈ సంవత్సరం 16 ఇన్నింగ్స్‌లలో 54.35 సగటుతో 761 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ వన్డే ర్యాంకింగ్‌లో కేవలం ఒక్క పాయింట్ తేడాతో వెనుకబడటం వలన నంబర్-1 స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి అతనికి వెంటనే ఒక చక్కటి అవకాశం ఉంది. నవంబర్ 30 నుంచి భారత్, సౌతాఫ్రికాతో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లలోనూ రోహిత్ శర్మ మంచి ప్రదర్శన చేస్తే, డారిల్ మిచెల్‌ను దాటి మళ్లీ అగ్రస్థానాన్ని సొంతం చేసుకోవడం ఖాయం. రోహిత్ శర్మ ప్రస్తుతం టీ20, టెస్ట్ ఫార్మాట్‌ల నుంచి రిటైర్మెంట్ తీసుకుని కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నాడు. ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో డారిల్ మిచెల్ (782), రోహిత్ శర్మ (781) మొదటి రెండు స్థానాల్లో ఉన్నారు.

# అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయండి

## ప్రభుత్వాన్ని ఆదేశించిన సుప్రీం కోర్టు



దేశ రాజధాని న్యూఢిల్లీలో అండర్ 14, 16 క్రీడా టోర్నీలను రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రస్తుతం ఢిల్లీలో నెలకొన్న వాయు కాలుష్యంపై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.అండర్ 16, అండర్ 14 ఇంటర్ జోనల్ క్రీడా టోర్నీలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్న ఢిల్లీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా న్యాయవాది అపరాజితా సింగ్ వేసిన పిటిషన్‌ను బీఆర్ గవాయ్-కే వినోద్ చంద్రన్ ధర్మాసనం బుధవారం విచారించింది.ఈ కాలుష్యం మధ్య క్రీడా టోర్నీలు నిర్వహిస్తే.. పిల్లలను గ్యాస్ చాంబర్స్‌లో పెట్టినట్లవుతుందని, వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కోర్టు వ్యాఖ్యానించింది. కాలుష్యం తగ్గేవరకు పాఠశాలల్లో క్రీడా టోర్నీలు నిర్వహించవద్దని, సురక్షిత ప్రాంతాల్లో ఈ టోర్నీలు నిర్వహించాలని సూచించింది. అవసరమైతే కాలుష్యం తగ్గే వరకు టోర్నీలను వాయిదా వేయాలని పేర్కొంది. ఈ మేరకు ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్‌కు సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. కాలుష్యం తీవ్రంగా ఉండే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఎలాంటి క్రీడా ఈవెంట్స్ నిర్వహించవద్దని పేర్కొంది.

# రింకూ సింగ్ భారీ శతకం..



ప్రతిష్టాత్మక దేశవాళీ టోర్నీ రంజీ ట్రోఫీలో టీమిండియా హిట్టింగ్ సెన్సేషన్ రింకూ సింగ్ దుమ్మురేపుతున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లోనూ తనదైన బ్యాటింగ్‌తో శతకాల మోత మోగిస్తున్నాడు. ఈ దేశవాళీ టోర్నీలో ఉత్తరప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న రింకూ సింగ్.. తమిళనాడుతో బుధవారం డ్రాగా ముగిసిన మ్యాచ్‌లో భారీ శతకంతో చెలరేగాడు.247 బంతులాడిన రింకూ సింగ్ 17 ఫోర్లు, 6 సిక్స్‌లతో 176 పరుగుల భారీ స్కోర్ చేశాడు. తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. దాంతో ఈ మ్యాచ్‌లో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 145.1 ఓవర్లలో 460 పరుగుల భారీ స్కోర్ చేసింది. 5 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన తమిళనాడు ఆఖరి రోజు ఆట ముగిసే సమయానికి 2 వికెట్లకు 103 పరుగులు చేసింది.ఫలితం తేలే పరిస్థితి లేకపోవడంతో ఇరు జట్ల కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దాంతో నిర్ణీత సమయం కంటే ముందే ఈ మ్యాచ్ ముగిసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన తమిళనాడు 455 పరుగుల భారీ స్కోర్ చేసింది. బాబా ఇంద్రజిత్(149), ఆండ్రూ సిద్దార్థ్(121) సెంచరీలతో రాణించారు. రింకూ సింగ్ భారీ శతకంతోనే ఈ మ్యాచ్‌లో యూపీ ఓటమిని తప్పించుకుంది. ఆంధ్రతో జరిగిన తొలి రంజీ మ్యాచ్‌లోనూ రింకూ సింగ్ 165 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్ కూడా ఫలితం తేలకుండా డ్రాగానే ముగిసింది. రింకూ సింగ్‌కు ఇది 9వ ఫస్ట్ క్లాస్ సెంచరీ. వరుసగా రెండో 150ం స్కోర్. 52 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 59.07 యావరేజ్‌తో రాణించిన రింకూ సింగ్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. తమిళనాడు, ఆంధ్ర స్పిన్నర్లను రింకూ సమర్థవంతంగా ఎదుర్కోవడంతో సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్‌కు రింకూ సింగ్‌ను తీసుకోవాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. కోల్‌కతా వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో స్పిన్ బౌలింగ్ ఆడలేక టీమిండియా 30 పరుగుల తేడాతో ఓడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రెండో టెస్ట్‌కు రింకూ సింగ్‌ను తీసుకోని తుది జట్టులో అవకాశం ఇవ్వాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. యూపీ తరఫున ఐదో స్థానంలో ఆడుతూ అద్భుతంగా రాణిస్తున్న రింకూ సింగ్‌ను టీమిండియాలో కూడా అదే స్థానంలో ఆడించాలని గంభీర్‌కు నెటిజన్లు సూచిస్తున్నారు. భారత టీ20 టీమ్‌లో భాగంగా ఉన్న రింకూ సింగ్.. తుది జట్టులో చోటు దక్కించుకోలేకపోతున్నాడు.

ఉత్తేజిత దినపత్రిక

# మిట్ట కందాల.ఘటనపై దోషులు ఎవరో. త్వరగా తేల్చండి.ఎమ్మార్పీఎస్ .డిమాండ్

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి)**



(నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందల గ్రామంలో. నవంబర్19వ తేదీన .ఎస్సీ కాలనీలో.3వ అంగన్వాడి కేంద్రంలో .చిన్న పిల్లలకు.మధ్యాహ్నం .పెట్టిన ఆహారం.పాలు గుడ్లు.తినడం వలన.పిల్లలు అస్వస్థతకు .గురైవారు. సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి.పిల్లల పరిస్థితి విషమించి.వాంతులు విరేచనాలు.ఎక్కువ. కావడం కావడంతో వారిని హుటాహుటిన ఆత్మకూరు ప్రభుత్వ .ప్రైవేటు.ఆసుపత్రులకు.పిల్లల.కుటుంబ సభ్యులు. తరలించడంజరిగినది.ఆసుపత్రికి వెళ్లిన.ఎమ్మార్పీఎస్ నాయకులు పిల్లల పరిస్థితి పై ఆరాధిసి.పిల్లల ఆరోగ్య పై డాక్టర్లు విచారించడం జరిగింది పిల్లలకు ఎలాంటి ప్రాణఅపాయం.లేదని డాక్టర్లు.చెప్పడంజరిగినది.చికిత్స అనంతరం .మిట్ట కందాల గ్రామాన్ని సందర్శించిన. ఉన్నతాధికారులను. ఎమ్మార్పీఎస్ .సీనియర్ నాయకులు.ప్రేమ్ రాజు మాదిగ .అడ్డాకుల ప్రసాద్ మాదిగ .రాంప్రసాద్ మాదిగలు.ప్రభుత్వ అధికారులను.జరిగిన విషయంపై .విచారించి. దోసు లు ఎవరో త్వరగా తేల్చాలని.ఉన్నతఅధికారులను డిమాండ్ చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ.చిన్నపిల్లల.ఆ లన.పాలన చూడాల్సిన.ఆయా టీచర్ల నిర్లక్ష్యమా.లేక. అంగన్వాడి.కేంద్రాలకు.నకిలీ.పౌష్టికాహారం సరఫరా చేసే కాంట్రాక్టర్ల.నిర్లక్ష్యమా. తప్పు.ఎవరిదైనా త్వరగా దోసులను .తేల్చికఠినంగా శిక్షించాలని .తెలియజేస్తున్నాం లేదంటే ఎమ్మార్పీఎస్ తోపాటు మిగతా ప్రజాసంఘాలను కలుపుకొని.పోరాటాలకు సిద్ధం కావాల్సి వస్తుందని ఈ విషయంపై ఉన్నతాధికారులు త్వరగా స్పందించి బాధితులకు న్యాయం చేయాలని ఒక్కో బాధిత కుటుంబానికి .హాస్పిటల్ ఖర్చుల.నిమిత్తం. 5000 రూపాయలు.చెల్లించే విధంగా రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఇలాంటి సంఘటనలు.పునరావృతం.కాకుండా చర్యలు తీసుకోవాలని.ప్రభుత్వ..ఉన్నతాధికారులకు తెలియజేస్తున్నాం.ఈ కార్యక్రమంలో .మిట్ట కందల.గ్రామస్తులు .చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కరించకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తాం! సిపిఎం

**ఉత్తేజిత న్యూస్ సి,బెలగల్ నవంబర్ 20**







మండలంలో రోడ్లు, మహిళలకు మరుగుదొడ్లు, డ్రైనేజీ సమస్యల తో పాటు ఇతర సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధి చేయాలని లేకపోతే ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్ అన్నారు,, సి బెళగల్ మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని బెలగల్ ఎమ్మార్వో కార్యాలయం ముందు సిపిఎం ఆధ్వర్యంలో మండల నాయకులు ఖాజా హుస్సేన్ అధ్యక్షతన కార్యకర్తలతో కలిసి ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది,, ధర్నా అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో వెంకటలక్ష్మి గారికి ఇవ్వడం జరిగింది,,, ధర్నాను ఉద్దేశించి సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జే,మోహన్ మాట్లాడుతూ..,,

సి బెలగల్ మండలంలో అనేక ప్రజా సమస్యలు ఉన్నాయని, దశాబ్దాలు గడుస్తున్న ప్రజా సమస్యల పరిష్కారం కాక మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదని,, కూటమి ప్రభుత్వం వచ్చి 15 నెలలు దాటుతున్న బెలగల్ మండలంలోని ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి, ముఖ్యంగా మండల కేంద్రమైన బెలగల్ బస్టాండ్ లో మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడం దురదృష్టకరమని, బెలగల్ మండల కేంద్రానికి గ్రామాల నుండి అనేకమంది ప్రజలు వస్తూ ఉంటారని, ఇటువంటి చోట బస్టాండ్ సెంటర్లో మహిళలకు మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరుగుదొడ్ల కోసం దాదాపు రెండు కిలోమీటర్ల దూరం వెళ్లవలసిన పరిస్థితి ఉన్నదని, వెంటనే బస్టాండ్ సెంటర్లో మహిళలకు మరుగుదొడ్లు ఏర్పాటు నిర్మించాలని, బెలగల్ లో ప్రస్తుతం వేస్తున్న రోడ్డు గతంలో గుంతలమే కావడంతో సిపిఎం పార్టీ అనేక పోరాటాలు చేయడంతో కొత్త రోడ్డు నిర్మాణం చేపట్టారని, కానీ వేస్తున్న రోడ్డు ప్రయాణికుల రద్దీ అనుకూలంగా లేదని, వెంటనే రోడ్డు నలభై అడుగులకు విస్తీర్ణము చేసి వేయాలని, బెలగల్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి 24 గంటలు పాటు వైద్యులను అందుబాటులో ఉంచాలని, పోలకల్ నుండి బెలగల్ మీదుగా ఎమ్మిగనూరు వరకు ఉన్న ప్రధానమైన రోడ్డు గుంతల మయమై ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ఆఖరుకు బస్సు డ్రైవర్లు కూడా ఈ రోడ్డు మార్గన రావడానికి ఇష్టపడడం లేదని, ఇటు ఎమ్మిగనూరు అటు కర్నూలుకు ప్రధానమైన రోడ్డు నిర్మాణం వెంటనే డబల్ రోడ్డు వేసి చేపట్టాలని, బెలగల్ మండల కేంద్రంలో కేవలం పదవ తరగతి వరకు మాత్రమే ప్రభుత్వ పాఠశాల ఉన్నదని, జూనియర్ , డిగ్రీ ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో మండలంలోని విద్యార్థులందరూ ఇతర పట్టణాలకు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, బెలగల్లో బస్టాండ్ నిర్మించారే తప్ప అది ప్రయాణికులకు ఉపయోగకరంగా లేదని, బస్టాండును పునర్నిర్మించి ప్రయాణికులు కూర్చునే విధంగా అనుకూలంగా తయారు చేయాలి, మండలంలోని అర్హులైన పేద ప్రజలందరికీ మూడు సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి, రాష్ట్రంలో చిన్న చిన్న చెరువులను అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాలు బెలగల్ లో వందల ఎకరాల్లో ఉన్న చెరువును పాలకుల అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వెంటనే బెలగాలి చెరువును రిజర్వాయర్ చేసి దిగువ ఉన్న రైతంగానికి సాగునీరు త్రాగునీరు అందించాలని, ఇలా మండలంలో అనేక ప్రజా

సమస్యలు ఏళ్ల తరబడి ఉన్న పాలకులు మారుతున్న పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం బెలగల్ మండలంలోని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి, బెలగల్ మండలాన్ని అభివృద్ధి చేయాలని లేని పక్షంలో సిపిఎం పార్టీ మండలంలోని ప్రజానీకాన్ని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని ఆయన హెచ్చరించారు,,

కార్యక్రమంలో బెలగల్ సిపిఎం నాయకులు చిన్న అక్బర్,సుందర్ రాజు,రాముడు,సంటన్న,జైలు, హమాలీ కార్మికులు వాసు,రఘు,వలి, ఖయ్యూం,శాంతన్న, నాయుడు, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

# తిరుచానూరు బ్రహ్మోత్సవాలలో ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, నవంబర్ 20.**



తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో టిటిడి చేపట్టిన విద్యుత్ అంలకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. తిరుచానూరు పరిసర ప్రాంతాలలో, తిరుపతిలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను మంత్ర ముగ్దులను చేస్తున్నాయి. శ్రీపద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తున్నాయి. బ్రహ్మోత్సవాల రాత్రుల సమయాలలో పండుగ వాతావరణాన్ని మరిపిస్తున్నాయి.శ్రీపద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలలో చిన్న, పెద్ద, మధ్య తరహా అమ్మవారి, స్వామి ప్రతిమలు దాదాపు 112కు పైగా అద్భుతమైన ఇల్యూమినేషన్ పనులు చేపట్టారు. ఈ సారి కొత్తగా తిరుచానూరు ఆస్థాన మండపం వద్ద అమ్మవారి ఆభరణాలు, ఆస్థాన మండపం ఎదురుగా అభిషేక లక్ష్మీ 3 డి విద్యుత్ ప్రతిమలను, పుష్కరిణి దక్షిణం వైపున గజ వాహనం, పుష్కరిణి తూర్పు వైపు త్రిముఖం, ఫ్లైఓవర్ సమీపంలో గోపురం లక్ష్మీ, తలుపుల మహా విష్ణు రూపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.పుష్కరిణి చుట్టూ 8 అష్ట లక్ష్మీ విద్యుత్ విగ్రహాలు, అన్నదానం సమీపంలో ధన లక్ష్మీ, పూడి సమీపంలో రాధాకృష్ణ, మార్కెట్ యార్డ్ వద్ద గడప లక్ష్మీ, అదేవిధంగా తిరుచానూరు పరిసర ప్రాంతాలలో మహా విష్ణు, గరుడ వాహనంపై స్వామి వారు, అమ్మవారు, కలశ లక్ష్మీ, విష్ణువు, లక్ష్మీ, అయోధ్య రాముడు, అష్ట లక్ష్మీలతో మహా విష్ణువు, విశ్వరూపం, అష్ట లక్ష్మీలు, లక్ష్మీ, సరస్వతి, వినాయకుడు, దశ విగ్రహాలు, ఎల్.ఈ.డి తోరణాలు, ఎల్.ఈ.డితో డిజైన్ చేసిన ఆర్చ్ లను ఏర్పాటు చేశారు. పద్మ సరోవరం లోపలి భాగంలో నాలుగు వైపులా జలపాతం ప్రవాహం వస్తున్నట్లు విద్యుత్ కాంతులు అదనపు ఆకర్షణ.తిరుచానూరు పరిసరాలు రాత్రుల సమయాలలో రజతంలా మెరిసిపోతున్నాయి. బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక శోభను అందిస్తూ, భక్తుల హృదయాలను ఆకర్షిస్తున్నాయి. తిరుచానూరు అంతటా విద్యుత్ కాంతుల వెలుగులు భక్తులను మంత్ర ముగ్ధలను చేస్తున్నాయి.

# విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేసిన అర్బన్ సీఐ

**ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 20:**



జాతీయ గ్రంథాలయ 58వ వారోత్సవాల సందర్భంగా 14 11 2025 వ తేదీ నుండి 20 11 2025 వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహనాలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు వక్తృత్వ పోటీలు మరియు వ్యాసరచన పోటీలను నిర్వహించి గ్రంథాలయ వారోత్సవాల గురువారం ముగింపు వేడుక ఘనంగా నిర్వహించి విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, వి రఘురామాచార్యులు, గవర్నమెంట్ ప్రిన్సిపల్ జూనియర్ కాలేజీ.

జి మహేశ్వరుడు గవర్నమెంట్ అసిస్టెంట్ న్యాయవాది, జిపి. చంద్రకళ లైబ్రరీ గవర్నమెంట్ గర్ల్స హై స్కూల్, వి రమాబాయి ల్యాబ్ ఇన్చార్జ్ గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్, జి . మద్దిలేటి హిస్టరీ లెక్చరర్ సాయిరాం డిగ్రీ కాలేజ్ లు హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు అందజేసి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలకు ఎలా వెళ్లాలో నిశా నిర్దేశం చేశారు. సమాజంలో జరుగుతున్న లీగల్ వివరాలు గురించి ఎలా ప్రమతలతో మెలగాలో విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ గేమ్స్ ,బెట్టింగ్ యాప్స్ పట్ల ఎంతో అప్రమతులతో ఉండాలని విద్యార్థిని విద్యార్థులకు తెలియ చెప్పడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథాల సంబంధించిన సిబ్బంది,పోలీస్ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భూపట్టాలు గల రైతులకు న్యాయం చేయండి

**తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన పట్టా రైతులు,సిపిఐ నాయకులు.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



భూ పట్టాలు ఉండి సాగులో గల 11 మంది రైతులకు న్యాయం చేయాలని సిపిఐ నాయకులు, సాగు చేస్తున్న రైతులు గురువారం రోజున తహసిల్దార్ రవికు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుగ్గలి మండల పరిధిలోని గల లింగనేని దొడ్డి గ్రామంలో 2009 సంవత్సరంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారుల ద్వారా 11 మంది రైతులైన కొత్త బురుజు అంపమ్మ, కున్నూరు రామాంజనమ్మ, ఓలమ్మ,పెద్ద నల్లమ్మ, మాల చిట్టెక్క,హరిజన లక్ష్మి,కుమ్మరి లక్ష్మీదేవి,దాసరి వరలక్ష్మి,వాలుకు నాగమ్మ, తెలుగు కృష్ణమ్మ,వసంతమ్మ అను నిరుపేద రైతులకు పట్టాలు పంపిణీ చేసినట్లు సిపిఐ నాయకులు, సాగు బడి రైతులు తెలియజేశారు.భూ పట్టాలు కలిగి అర్హత కలిగిన 11 మంది రైతులకు తిరిగి తమ భూమి తమకు ఇప్పించాలని వారు తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఉన్న కొంత భూమిలోనే జీవనం సాగించే నిరుపేద రైతులకు న్యాయం చేయాలని వారు తహసిల్దార్ ను కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,సిపిఐ సీనియర్ నాయకులు బోయ నరసింహులు, కాశీనాథ్,హరిచంద్ర,లింగనేని దొడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.





# పూడ్ పాయిజన్ పిల్లలకు మెరుగైన వైద్యం అందించాలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 20:**

నందికొట్కూరు నియోజకవర్గం పాములపాడు మండలం మిట్టకందాల గ్రామంలోని అంగనివాడి కేంద్రలో పిల్లలకు పూడ్ పాయిజన్ అయిన విషయం తెలుసుకున్న నందికొట్కూరు టిడిపి సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, మరియు టిడిపి నియోజకవర్గ నాయకులు,ఫుడ్ పాయిజన్ అయిన పిల్లలను పరామర్శించి ఆత్మకూరు లోని ప్రభుత్వ హాస్పిటల్ నందు నలుగురు పిల్లలను మరియు వామిక పిల్లల హాస్పిటల్ నందు ముగ్గురు పిల్లలను, నందికొట్కూరు లోని అనసూయ హాస్పిటల్ నందు ఒకరిని, పిల్లలను కలిసి ఆరోగ్య క్షేమాలను డాక్టర్ల ద్వారా తెలుసుకొని కుటుంబాలను పరామర్శించరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ హరినాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు తిమ్మారెడ్డి, మిట్టకందల హరి ప్రసాద్, సురేష్, కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, కో క్లస్టర్ అమర్నాథ్,కరీం బాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**: అమ్మవారిని దర్శించుకున్న మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 20 :**



నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామంలోని మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం చివరిరోజు సందర్భంగా నిర్వహించిన లక్ష బిళ్వార్చన కార్యక్రమంలో పాల్గొని నాగ లింగేశ్వర స్వామి వారిని, పార్వతి అమ్మవారిని దర్శించుకొన్న సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నందికొట్కూరు బీజేపీ ఇంచార్జ్ దామోదర్ రెడ్డి, కో కన్వీనర్ అమర్నాథ్, చక్రం హొటల్ హరి కేశవ్, దత్తు, నరసింహ రెడ్డి, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మి చెట్టు వద్ద ఘనంగా కార్తీక దీపోత్సవం

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 20:**



కార్తీక మాసోత్సవాన్ని పురస్కరిం చుకొని స్కాలర్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో పట్టణంలో ఆత్మకూరు రోడ్ లో ఉన్న జమ్మి చెట్టు వద్ద గురువారం కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. స్కాలర్ స్కూల్ అధ్యక్షులు కాళ్లూరి లక్ష్మీదేవి, కరస్పాండెంట్కాళ్లూరి శివప్రసాద్ లు మాట్లాడుతూహిందువులకు ఈ నెల శివుడు, విష్ణువు లిద్దరి పూజ కొరకు చాలా పవిత్రమైనది. ఈ కార్తీకమాసము స్నానములకు, వివిధ వ్రతములకు ప్రత్యేకమైనది అని అన్నారు.'కార్తికసమో మాసో న కృతేన సమం యుగమ్,న వేదసదృశం శాస్త్రం న తీర్థం గంగయా సమమ్.'కార్తీకమాసానికి సమానమైన మాసమేదీ లేదుబీ సత్యయుగంతో సమానమైన యుగమేదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ స్కూల్ సిబ్బంది, శివ భక్తులు, విష్ణు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# దామోదర కార్తీక మాసం దీపోత్సవం వేడుకలు

**: ప్రవీణ్ కుమార్ ప్రభు జి ఆధ్వర్యంలో**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 20:**



నందికొట్కూరు పట్టణంలో నంద్యాల రోడ్డు వైపు గల గోశాలలో కార్తీకమాసం సందర్భంగా నారద ముని భక్తబృందం వారి ఆధ్వర్యంలో దామోదర కార్తీక మాస దీపోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది.ప్రవీణ్ కుమార్ ప్రభుజి దామోదర లీలల గురించి , గోమాత వైభవం గురించి వివరించారు. గోమాతను పూజించడం వలన సకల దేవతలు మరియు పితృదేవతలు సంతృప్తి చెందుతారని తెలిపారు. గోశాల దర్శనము వలన శారీరక, మానసిక ఇబ్బందులు తొలుగుతాయని,సకలాభీష్టాలు కలుగుతాయని వివరించారు. గోశాల నిర్వహణ అధికారి అయిన అలవాల కిషోర్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మరియు శ్రీ.ప్రవీణ్ కుమార్ ప్రభుజీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉత్తేజిత దినపత్రిక





# సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం

**బాబా బోధనలు మార్గదర్శనం చేశాయి**
**శతజయంతి ఉత్సవాల్లో క్రికెటర్ టెండూల్కర్**

పుట్టపర్తి: సత్యసాయి బాబా బోధనలు నాలో ఎంతో ప్రేరణను ఇచ్చాయని.. ఐదేళ్ల వయస్సులో ఉన్నప్పుడు తన వెంట్రుకలు సత్యసాయిలా ఉన్నాయనే వారని మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తెలిపారు.. తమ మదిలో ఎన్నో ప్రశ్నలకు బాబా దగ్గర సమాధానాలు దొరికాయన్నారు.. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో సచిన్ మాట్లాడారు. బాబా బోధనలు తనను మార్గదర్శనం చేశాయని.. బాబా ఆశీస్సులతో జీవితంలో ఎన్నో సాధించానని చెప్పుకొచ్చారు. ప్రజలను ఎప్పుడు జడ్జ్ చేయొద్దని వారిని అర్థం చేసుకోవాలని బాబా నాతో చెప్పారు. దీని వల్ల చాలా సమస్యలు తొలగిపోతాయన్నారని గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ నాటి రోజులను సచిన్ గుర్తు చేసుకున్నారు. 2011 వరల్డ్‌కప్ ఆడుతున్నప్పుడు తాను ఎంతో భావోద్వేగంగా ఉండేవాడినన్నారు. ఈ మ్యాచ్ అడేటప్పుడు బెంగళూరులో ఉన్నామని.. ఆ సమయంలో సత్య సాయిబాబా తన ఫోన్ చేసినట్లు సచిన్ గుర్తు చేసుకున్నారు. తను ఓ పుస్తకం సైతం పంపినట్లు చెప్పారు. ఆ పుస్తకం తనకు సానుకూల దృక్పథాన్ని, స్ఫూర్తిని ఇచ్చిందని.. ఆ ఏడాదిలో ట్రోఫీ కూడా గెలుచుకున్నామన్నారు. అది నాకు గో÷–డలెన్ మూమెంట్ అని సచిన్ చెప్పాడు..

**పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం**
**స్వాగతించిన సిఎం చంద్రబాబు, డిప్యూటి పవన్**
**సత్యసాయితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోడీ**

పుట్టపర్తి: ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళు లర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని చిత్రాలను ఎక్స్‌లో పంచుకున్నారు..

**శతజయంతికి ఆహ్వానం అదృష్టం**
**బాబా సేవలు చిరస్మరణీయం: ఐశ్వర్యా రాయ్**

పుట్టపర్తి: సత్యసాయి శతజయంతికి తనను ఆహ్వానించడం గౌరవంగా భావిస్తున్నానని నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ పేర్కొన్నారు.. సత్యసాయి బోధనలు ప్రపంచానికి మార్గదర్శనం చేశాయన్నారు.. సత్యసాయి ట్రస్ట్ ఎన్నో విద్యా సంస్థలు పెట్టి పేదలకు ఉచిత విద్య అందిస్తోందని కొనియాడారు. తాజాగా సత్యసాయి శతజయంతి ఉత్సవ కార్యక్రమంలో ఐశ్వర్యరాయ్ ప్రసంగించారు. ప్రజలకు సత్యసాయి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సత్యసాయి జన్మించి వందేళ్లు గడిచింది. ఆయన భౌతికంగా మనతో లేకపోయినా.. లక్షలాది మంది గుండెల్లో ఎప్పుడూ కొలువై ఉంటారు. బాబా నేర్పిన పాఠాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. సత్యసాయి బాబా ఆచరించిన విధానాలు ఎప్పటికీ మనతోనే ఉంటాయన్నారు. ఆయన ఎప్పుడూ ఒక మాట చెప్పేవారు. 'నిజమైన నాయకత్వం అంటే భగవంతుడికి, ప్రజలకు సేవ చేయడం' అని వివరించేవారని గుర్తు చేసుకున్నారు. సత్యసాయి ఛారిటీ చేస్తున్న సేవలను కొనియాడుతూ.. ఈ ఛారిటీ ద్వారా వేలాది మంది విద్యార్థులకు ఉచితంగా విద్య అందుతోందని తెలిపారు. సత్యసాయి ట్రాస్ట్ ద్వారా నెలకొన్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వందలాది మంది పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందుతున్నాయన్నారు.

**సర్వమానవ సంక్షేమమే బాబా ధ్యేయం**
**భూమిపై మనం చూసిన దేవుడు ఆయనే**
**శతజయంతి ఉత్సవాల్లో సిఎం చంద్రబాబు**

పుట్టపర్తి:విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన.. మనం చూసిన దైవస్వరూపం సత్యసాయిబాబా అని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో చంద్రబాబు మాట్లాడారు. ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్, పలువురుమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. ప్రపంచమంతా ప్రేమను పంచారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు. 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని చంద్రబాబు అన్నారు. సత్యసాయి సిద్ధాంతాన్ని అందరూ అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన సేవా సిద్ధాంతాలను విశేషంగా అభినందించారు. ప్రపంచం చూసిన ప్రత్యక్ష దైవం, ప్రేమ, సేవలకు ప్రతిరూపం శ్రీ సత్యసాయి బాబా. సత్యసాయి బాబా జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటామని ఆయన స్పష్టం చేశారు. సత్యసాయి బాబా వ్యక్తిత్వంలో ఒక అసాధారణ ఆకర్షణ ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. నాస్తికులని కూడా ఆధ్యాత్మికత వైపు మళ్లించే శక్తి ఆయనలో ఉందని అన్నారు చంద్రబాబు.. 'మానవ సేవే మాధవ సేవ' అనే బాబా సిద్ధాంతమే ప్రపంచానికి నిజమైన సందేశమని సీఎం అన్నారు. సత్యసాయి బాబా ఒకటో తరగతి నుండి పీహెచ్‌డీ వరకు పూర్తిగా ఉచితంగా విద్య అందించి లక్షల్లో విద్యార్థుల భవిష్యత్తును మలిచారని చంద్రబాబు గుర్తుచేశారు. కేవలం ఆధ్యాత్మికతకే పరిమితం కాకుండా, ఆస్పత్రులు, నీటి ప్రాజెక్టులు, సేవా సంస్థలు ద్వారా వేలాది మందికి ప్రాణాధారం అయ్యారని తెలిపారు. భక్తులపై అపారమైన ప్రేమ చూపిన సత్యసాయి బాబా, వారిని ఎల్లప్పుడూ 'బంగారూ' అని పిలిచేవారని సీఎం గుర్తుచేశారు. అది ఆయన హృదయపూర్వక ప్రేమకు ప్రతీక అని వ్యాఖ్యానించారు. 'సత్యసాయి సిద్ధాంతం అందరూ అర్థం చేసుకోవాలి' సూచించారు.. ప్రపంచమంతా ప్రేమను పంచారు.. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెబుతారని తెలిపారు.. 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారిన గుర్తించారు.. ఏకంగా 102 విద్యాలయాలు నెలకొల్పారు.. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారని.. ఏకంగా 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని తెలిపారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..



**పుట్టపర్తిలో ప్రధాని మోడీకి ఘనస్వాగతం**
**స్వాగతించిన సిఎం చంద్రబాబు, డిప్యూటి పవన్**
**సత్యసాయితో అనుబంధాన్ని గుర్తు చేసుకున్న మోడీ**

పుట్టపర్తి: ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం మరోసారి ఆంధ్రప్రదేశ్ పర్యటనకు వచ్చారు.. పుట్టపర్తిలోని శ్రీ సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని నివాళులర్పించారు.. అయితే, తన పర్యటనకు ముందు.. తన పుట్టపర్తి టూర్‌పై ఎక్స్‌లో పోస్ట్ చేశారు ప్రధాని నరేంద్ర మోడీ.. తనకు సత్యసాయితో ఉన్న అనుబంధాన్ని.. ఆయన సేవలను కొనియాడుతూ.. గతంలో తాను సత్యసాయిని కలిసిన ఫొటోలను షేర్ చేశారు.. శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి ఆంధ్రప్రదేశ్‌లోని నా సోదర సోదరీమణులలో ఒకరిగా ఉండటానికి ఎదురుచూస్తున్నాను. సమాజ సేవ, ఆధ్యాత్మిక మేల్కొలుపు కోసం ఆయన జీవితం, చేసిన ప్రయత్నాలు తరతరాలకు మార్గదర్శకంగా ఉంటాయి. ఆయనతో సంభాషించడానికి మరియు ఆయన నుండి నేర్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు నాకు వివిధ అవకాశాలు లభించాయని అంటూ ఎక్స్‌లో పేర్కొన్నారు ప్రధాని మోడీ.. ఇక, మా సంభాషణల నుండి కొన్ని దృశ్యాలు ఇక్కడ ఉన్నాయి అంటూ.. సత్యసాయి బాబాను గతంలో కలిసిన కొన్ని



## మళ్లీ పెరిగిన బంగారం ధరలు



తాజాగా తులంపై 100 పెరుగుదల

హైదరాబాద్: బంగారం ధరలు కొనుగోలుదారులకు మళ్లీ షాక్ ఇచ్చాయి. ధరలు తగ్గినట్టే తగ్గి మరోసారి పైకి కదిలాయి. మార్కెట్‌లో మంగళవారం ధర భారీగా దిగివచ్చినప్పటికీ తాజాగా బుధవారం మళ్లీ పెరిగింది. డిమాండ్ బలంగా ఉండడంతో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో ధర పెరిగినట్లుగా ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. 24 క్యారెట్ల బంగారంపై రూ.1500 పెరిగి తులానికి రూ.1,27,300కి చేరుకుంది. అదే సమయంలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.1500 పెరిగి తులానికి రూ.1,26,700కి చేరుకుంది. అదే సమయంలో వెండి ధర సైతం భారీగానే పెరిగింది. రూ.4వేలు పెరిగి కిలోకు రూ.1.60లక్షలకు ఎగిసింది. దాంతో మూడురోజుల తర్వాత ధరలు బులియన్ మార్కెట్‌లో ధరల తగ్గుదలకు బ్రేక్ పడినట్లయ్యింది. యూఎస్ లేబర్ మార్కెట్‌లో బలహీనమైన సంకేతాలు వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలను సజీవంగా ఉంచాయని విశ్లేషకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా స్పాట్ గోల్డ్ వరుసగా రెండో సెషన్‌లో పెరిగాయి. ఔన్స్‌కు 1.14 శాతం పెరిగి 4,114.01 డాలర్లకు చేరుకుంది. ఔన్సుకు వెండి ధర 3.09 శాతం 52.26 డాలర్లకు పెరిగింది. బుధవారం రాత్రి ఫెడరల్ ఓపెన్ మార్కెట్ కమిటీ అక్టోబర్ సమావేశం వివరాలు వెల్లడికానుండగా.. పెట్టుబడిదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని.. దాంతో స్పాట్ గోల్డ్ 4,084 డాలర్ల కంటే ఎక్కువగా ట్రేడ్ అవుతోందని తెలిపారు. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.1,24,860 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,14,450 పలుకుతున్నది. ఇక కిలో వెండి రూ.1.76లక్షల వద్ద ట్రేడవుతున్నది.

## కాలం గర్భంలోకి మావోయిస్ట్ పార్టీ !

మావోయిస్టుల చరిత్ర ముగిసినట్లుగానే భావించాలి. ఉవ్వెత్తున ఎగిసిన పీపుల్స్‌వార్ ఇప్పుడు గతచరిత్రగా మిగిలిపోయింది. ప్రజలతో సంబంధాలు, ప్రజల సమస్యలపై పోరాటం ఉన్నంత వరకు వారు బలంగా ఉన్నారు. ప్రజల అండదండ ఉన్నంత వరకు ఉద్యమం బలంగా సాగింది. కానీ కేవలం అడవికే పరిమితమై, ప్రజలకు దూరమైన నేపథ్యంలో వారికి అండదండలు కరువయ్యాయి. కొండపల్లి సీతారామయ్య మొదలు, గణపతి వరకు పీపుల్స్‌వార్ ఉండగా బలమైన విప్లవపార్టీగా వెలుగొందింది. అలాగే గ్రామస్థాయిలో ప్రజల మన్ననలను పొందింది. ప్రజల సమస్యలపై నిలదీసేలా ఉద్యమాన్ని నిర్మించింది. రాజకీయ నాయకులు గ్రామాలకు వెళ్లాలంటేనే భయపడేలా చేసింది. భూకమందులు పారిపోయి పట్టణాలకు చేరారు. రైతులకు అండగా నిలిచారు. మొత్తంగా సమస్యలపై ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం, వారికి మేం అండగా ఉన్నామని చెప్పడం ద్వారా బలమైన విప్లవపార్టీగా నిలిచింది. కానీ ప్రజలతో దూరం అయినందున క్రమంగా పార్టీ బలహీనపడుతూ వచ్చింది. అంతెందుకు మావోయిస్ట్ పార్టీగా మారిన తరవాతనే దాని పతనం ప్రారంభమయ్యింది. గ్రామాల్లో మొదలు పట్టణాల్లో కూడా మావోలు దందాలు మొదలు పెట్టారు. కేవలం దందాలు చేసి బెదరించుకునే బ్యాచ్‌గా మారింది. పట్టణాల్లో మావో అగ్రనేతల విలాసాలు బయట పడ్డాయి. పోలీసులకు దొరికిపోయారు. కొందరు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఇలా ఆ పార్టీలో కల్చర్ మారింది. ప్రజల పక్షాన పోరాడాలన్న లక్ష్యం పోయింది. దీనికితోడు ప్రపంచం మారుతోంది. అడవుల్లో ఉండి పోరాడేందుకు ఎవరు కూడా సిద్దంగా లేరు. ఎవరికి వారు తమ కెరీర్ కోసం చదువులను కొనసాగించారు. ఒకప్పుడు డాక్టర్లు, ఇంజనీర్లు వంటి వారు పీపుల్స్‌వార్‌కు ఆకర్శితులయ్యారు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు.

సిద్దాంతాలకు ఆకర్శితమై పోరాడే వారు లేరు. ప్రజలు ఏదో పనిచేసుకుని బతికేందుకే సిద్దంగా ఉన్నారు. విదేశీ విద్య అందుబాటులోకి రావడంతో యువత విదేశాల బాట పట్టింది. ఇలా రిక్రూట్‌మెంట్లు ఆగిపోయాయి. ఉన్నవారు అడవులకు పరిమితం అయ్యారు. అలాగే పోలీస్ నిర్బంధం వల్ల పార్టీ విస్తరణ అన్నది లేకుండా పోయింది. మొత్తంగా ఒకప్పుడు పీపుల్స్‌వార్‌గా ఉన్న పార్టీ క్రమేణా ప్రాభవం కోల్పోయి మావోయిస్ట్ పార్టీగా మరింత పతనం అయ్యింది. అగ్రనేతల దూరదృష్టి లోపం, విభేదాలు, లొంగుబాట్లు ఇలా అంతా కలసి నిర్వీర్యం అయ్యింది. దీనికితోడు పోలీస్ నిర్బంధం పెరిగింది. గతంలో కూడా నిర్బంధం ఉన్నా ప్రజలు తమ కడుపులో పెట్టుకుని దాచుకున్నారు. ఇకపోతే నమ్ముకున్న గిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో మట్టుపెట్టారు. కితాతక హత్యలకు పాల్పడ్డారు. గొడ్డలితో నరికి వేయడం,కాళ్లూ చేతులు నరకడం వంటి కిరాతక చర్యలకు పాల్పడ్డారు. పోలీసులు ఎంతగా హింసకు పాల్పడ్డారో అంతకు మించి అన్నట్లుగా నక్సల్స్ హింససాగింది. వారి పతనావస్థకు ఇవన్నీ కారణాలుగానే చూడాలి. తాజాగా హిడ్మా ఎన్‌కౌంటర్‌తో అగ్రనేతలంతా మట్టికరిచినట్లే. కొందరు లొంగిపోయారు. మరికొందరు నేలకొరిగారు. ఇటీవల మల్లోజుల తదితర అగ్రనేతలు లొంగిపోవడం కూడా ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించు కునేందుకే అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇన్నేళ్ల సుదీర్ఘ పోరాటంలో మావోయిస్టులు సాధించిందేమీ లేదు. వేలాదిమందిని వారు పొట్టన పెట్టుకున్నారు. అలాగే వేలాదిమంది మావోలు కూడా మృత్యువాత పడ్డారు. చివరకు ఉద్యమపార్టీ సాధించింది సున్నా అనే చెప్పాలి. మారేడిమిల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఐదుగురు చనిపోయిన క్రమంలో ప్రతి ఒక్కరూ అవలోకన చేసుకోవాలి. అడవుల బాట పట్టిన మావోల కారణంగా ఎందరో జీవితాలు నాశనం అయ్యాయి. ఎందరో తమ వృత్తిని, చదువును వదిలి పోరాటంలో దూకడంతో కుటుంబాలను రోడ్డున పడేశారు. వందలాదిమంది తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారు. తాజాగా మారేడిమిల్లిలో జరిగిన హిడ్మా ఎన్ కౌంటర్‌లో తప్పించుకున్న ఆరుగురు కూడా హతమయ్యారని అధికారులు వెల్లడించారు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి దేవ్ జీ ఎన్‌కౌంటర్‌లో మరణించాడని వస్తున్న సమాచారాన్ని పోలీసులు ఖండించారు. అయితే పోలీసులు పట్టుబట్టి అడవులను జల్లెడ పడుతున్నారు. దీంతో వారు తప్పించుకునే పరిస్థితి లేకుండా పోయింది. అందుకే పోలీస్ తూటాలకు నేలకొరగక తప్పడం లేదు. పీపుల్స్‌వార్ ఒక సిద్ధాంతం కోసం ఆవిర్భవించింది. ఒక నిబద్దతో పనిచేసింది. ప్రజల సమస్యలపై పోరాటం, రాజకీయ అవినీతిపై నిక్కచ్చిగా పోరాడింది. ప్రజలకు అండగా నిలిచింది. పెత్తందార్ల భరతం పట్టింది. అక్రమాలను నిలదీసింది. భూస్వామ్య విధానాలపై పోరాడింది. కానీ అవేవీ ఇప్పుడు నిలవలేదు. పీపుల్స్‌వార్ ఉన్నంత కాలం గ్రామస్థాయిలో కొంత భయం ఉండేది. ఎక్కడ వారికి తెలిస్తే తమను చంపేస్తారేమో అన్న భయం ఉండేది. అయితే ఇన్నేళ్ల పోరాటంలో ఏం సాధించా రన్నది ప్రశ్న. ఈ ప్రశ్న ప్రతి ఒక్కరూ వేసుకోవాలి. పాటలు, రెచ్చగొట్టే ప్రసంగాలతో అప్పట్లో మావోల్లో చేరడానికి చాలామంది వచ్చేవారు. పశువుల కాపరులు కూడా దళాల్లో చేరారు.

## విరాళరూపంలో 415 కోట్లు వసూలు

**అక్రమంగా నిధులు సమీకరించినట్లు ఆరోపణలు**

**కస్టడీకి అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్దిక్**

**విచారణలో పలు కీలక ఆధారాల సేకరణ**

న్యూఢిల్లీ: అల్ ఫలాహ్ గ్రూపు చైర్మన్ జావద్ అహ్మద్ సిద్ధిక్‌కు విరాళాల రూపంలో 415 కోట్లు అందినట్లు ఈడీ పేర్కొన్నది. తన ట్రస్టుకు చెందిన విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థుల నుంచి అక్రమ రీతిలో ఆ నిధులను సమీకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. గల్ఫ్‌లో ఫ్యామిలీ సభ్యులు స్థిరపడడం వల్ల అక్కడికి పారిపోయే ఆలోచనలో ఆయన ఉన్నట్లు తెలిసింది. ఫరీదాబాద్‌లో రోజంతా జరిగిన తనిఖీల తర్వాత అల్ ఫలాహ్ వర్సిటీ గ్రూపు చైర్మన్ సిద్ధిక్‌ను కస్టడీలోకి తీసుకున్నారు. ఈనెల 10వ తేదీన జరిగిన ఎర్రకోట కారు పేలుడు ఘటనతో వర్సిటీకి లింకు ఉన్న కారణంగా ఆ కోణంలో దర్యాప్తు ముమ్మరం చేశారు. 13 రోజుల పాటు ఈడీ కస్టడీకి ఆయన్ను అప్పగించారు. తప్పుడు అక్రెడిటేషన్, గుర్తింపు చూపిస్తూ విద్యార్థులు, పేరెంట్స్ నుంచి ఆ వర్సిటీ భారీగా వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ రూపంలోనే 415 కోట్లు సేకరించినట్లు తెలుస్తున్నది. పరారీ అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో అతన్ని కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ఈడీ పేర్కొన్నది. 1990 నుంచి అల్ ఫలాహ్ వర్సిటీ అంచలంచెలుగా ఎదిగిందని, ఇప్పుడు ఓ పెద్ద విద్యాసంస్థగా మారినట్లు తెలిపింది. అల్–ఫలా యూనివర్సిటీపై మంగళవారం ఈడీ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యూనివర్సిటీ తప్పుడు అక్రిడిటేషన్ ఆధారంగా విద్యార్థుల నుంచి మొత్తం రూ.415.10 కోట్లు వసూలుచేసినట్లు ఈడీ అధికారులు వెల్లడించారు. ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపినట్లు గుర్తించామన్నారు. ఎటువంటి గుర్తింపు లేకుండానే విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తూ.. ఫీజులు వసూలుచేస్తున్నట్లు ఆరోపించారు. విశ్వవిద్యాలయానికి చెందిన ప్రధాన కార్యాలయంతో పాటు సంస్థ ట్రస్టీల ప్రాంగణంలో దాడుల అనంతరం మనీలాండరింగ్ కేసులో ఈడీ అధికారులు విశ్వవిద్యాలయం ఛైర్మన్ జావెద్ అహ్మద్ సిద్దిఖీని అరెస్టు చేసి ప్రశ్నిస్తున్నారు.

సోదాల్లో రూ.48 లక్షలకు పైగా నగదు, డిజిటల్ పరికరాలు, డాక్యుమెంటరీ ఆధారాలు లభ్యమైనట్లు తెలిపారు. 2014–15 నుంచి 2024–25 ఆర్థిక సంవత్సరాల వరకు ఉన్న విశ్వవిద్యాలయ ఆదాయ పన్ను రిటర్నులలో ఫీజుల రూపంలో వచ్చిన ఆదాయాన్ని స్వచ్ఛంద విరాళంగా చూపిస్తున్నట్లు గుర్తించారు. అక్రమంగా సంపాదిస్తున్న ఈ నిధులను ఎక్కడికి మళ్లిస్తున్నారనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామన్నారు.







# ఇంట్లోనే ఉగ్గు తయారు చేయండిలా..

మార్కెట్లో పిల్లల కోసం ఎన్నో రకాల ఉగ్గు ఉన్నాయి. ఇవి చాలా టేస్టీగా ఉంటాయి. కారణం ఇందులో ఎక్కువ శాతం చక్కెర ఉంటుంది. అయితే, పిల్లలకి వీటిని తినిపించడం వల్ల చిన్న తనం నుంచే వారికి మనకి తెలియకుండానే చక్కెర తినిపించినవారవుతాం. దీనిలో పోషకాల సంగతి పక్కన పెడితే ఈ ఉగ్గు కారణంగా ఎన్నో సమస్యలు వస్తాయి. అలా కాకుండా మనమే ఇంట్లోనే ఉగ్గుని తయారు చేయొచ్చు. ఎలానో తెలుసుకోండి.

మార్కెట్లో దొరికే ఉగ్గు.. ముందుగా చెప్పుకున్నట్లుగా మార్కెట్లో దొరికే ఉగ్గులో చాలా వరకూ పంచదార ఉంటుంది. దీంతో పిల్లలకి అధిక బరువు, మలబద్ధకం, దంతాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, మీరే చక్కగా ఉగ్గు తయారు చేయొచ్చు. అదెలాగో తెలుసుకోండి.


కావాల్సిన పదార్థాలు.. ముందుగా ఓ కప్పు మిక్స్డ్ గ్రెయిన్స్ తీసుకోండి. ఇందులో గోధుమలు, బియ్యం, బార్లీ, రాగులు ఉండేలా చూసుకోండి. వీటితో పాటు పప్పులు.. అందులో పొట్టుతో ఉండేలా చూసుకోండి. పెసలు, మినపప్పు, ఎర కందిపప్పు అన్నీ పొట్టుతో కలిపి అరకప్పు తీసుకోండి. వీలైతే వీటిని స్ప్రౌట్స్‌లా చేసి తీసుకుంటే మరీ మంచిది.

తయారీ విధానం.. ముందుగా ఈ పదార్థాలన్నీ కలిపి డ్రై రోస్ట్ చేయాలి. మెత్తని పిండిలా చేయాలి. ఈ పిండిని మొత్తం గాలి చొరబడని కంటెయినర్‌లో వేసి స్టోర్ చేయండి. ఇప్పుడు ఉగ్గు చేయాలనుకున్నప్పుడు ఓ గిన్నె తీసుకుని అందులో కొద్దిగా నెయ్యి వేసి పిండి వేసి రోస్ట్ చేయాలి. అందులోనే ఓ స్పూన్ పల్లీల పొడి, నువ్వుల పొడి వేసి నీరు పోసి ఉడికించాలి. మీకు ఇష్టమనుకుంటే అందులోనే పండ్లు కూడా వేయొచ్చు. అంతే చక్కని ఉగ్గు రెడీ.

పప్పులతో ప్రయోజనాలు.. పప్పులు అనే శక్తికి మారుపేరు అని చెప్పొచ్చు. పిల్లలు తల్లిపాలు మానేసి నప్పుడు పిల్లలకి కావాల్సిన శక్తి ఈ పప్పులు అందిస్తాయి. కారణం ఇందులో ప్రోటీన్స్, ఐరన్, విట మిన్స్, ఖనిజాలు, బయోయాక్టివ్ పదార్థాలు ఉండడమే.

తృణధాన్యాల ప్రయోజనాలు.. ఇక హోల్ గ్రెయిన్స్‌లో ఫైబర్, బి విటమిన్స్, జింక్, మెగ్నీషియం, మాంగనీస్‌లు ఉంటాయి. ఫైబర్ పిల్లల జీర్ణ వ్యవస్థని మెరుగ్గా చేస్తుంది. జింక్, మెగ్నీషియంలు ఇమ్యూనిటీని బలంగా చేస్తాయి. మాంగనీస్ పెరుగుదల, బ్రెయిన్ డెవలప్‌మెంట్‌కి హెల్ప్ చేస్తాయి.






# 5 లక్షణాలు ఉంటే కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉన్నట్లేనట..

మన బాడీలో కిడ్నీలు చాలా కీ రోల్ పోషిస్తాయి. వీటిని జాగ్రత్తగా కాపాడుకోవడం చాలా ముఖ్యం. అయితే, కొన్ని చిన్న చిన్న లక్షణాలను మనం అస్సలు పట్టించుకోం. కానీ, అలాంటివే పెద్ద సమస్యలుగా మారతాయి. ఈ నేపథ్యంలోనే కిడ్నీ సమస్యల్ని మనం ముందుగా కాకుండా చాలా ఆలస్యంగా తెలుసుకుంటాం. ఈ కారణంగా చిన్న ప్రాబ్లమ్ కాస్తా డయాలసిస్, కిడ్నీ ఫెయిల్యూర్ వరకూ వెళ్తుంది.

కిడ్నీల ఆరోగ్యం.. మన బాడీలో కిడ్నీలు ఎన్నో పనులు నిర్వహిస్తుంది. ఇది రక్తాన్ని శుద్ధి చేసి బాడీలోని ఇతర ద్రవాలు, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడానికి ద్రవ వ్యర్థాలను తొలగించడానికి హెల్ప్ చేస్తాయి. అలాంటి కిడ్నీలను జాగ్రత్తగా చూసుకోవాలి. కిడ్నీ సమస్యలు ఉంటే కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. వాటిని గుర్తించడం చాలా ముఖ్యం. అలాంటి లక్షణాలు ఏంటో తెలుసుకోండి.

ఆకలి లేకపోవడం.. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు, అవి సరిగ్గా పనిచేయనప్పుడు ఆకలి సరిగా ఉండదు. ఇది చాలా అధ్యయనాలు వెల్లడించాయి. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు ఆకలిగా అనిపించదు. కాబట్టి, ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయొద్దు.

చర్మంపై దురద.. చర్మంపై దురద అనేది అనేక కారణాల వల్ల వస్తుంది. అయితే, కిడ్నీ సమస్యలు ఉన్నవారికి కూడా ఈ సమస్య ఉంటుంది. దీనిని కూడా గమనించాలి.

నిద్రలేమి.. మనకి హాయిగా నిద్ర పడుతుంటే శరీరంలో ఎలాంటి సమస్యలు లేనట్టే. కిడ్నీ సమస్యలు ఉంటే రాత్రి పూట సరిగ్గా నిద్రపట్టదు. మెలకువ వస్తుంటుంది. పగటి పూట ఎక్కువగా నిద్ర వస్తుంటుంది. కిడ్నీ సమస్యలు ఉంటే బాడీ పెయిన్స్, చిన్న పనికే అలసట వస్తుంటుంది. ఈ సమస్యలకి రెస్ట్ తీసుకుంటే సరిపోతుంది. బాడీ ఎప్పుడు అలసిపోతుంటే దానికి కిడ్నీ సమస్యలు కూడా ఓ కారణమవ్వొచ్చు.

మూత్రంలో మార్పు.. మూత్రంలో వచ్చే మార్పులని కూడా కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. మూత్రం రంగులో మార్పు, వాసన చూసి కిడ్నీ సమస్యల్ని గుర్తించొచ్చు. ఇంతకు ముందు ఉన్నట్లుగా కాకుండా ముదురు రంగులో కాస్తా వాసన వస్తుంటే కిడ్నీల్లో ఏదో సమస్య ప్రారంభమైందని గుర్తించొచ్చు.

వీటిని గమనించండి.. అయితే, ఈ లక్షణాలన్నీ వేర్వేరు సమస్యల కారణంగా కూడా ఉండొచ్చు. కానీ, మీకు ఇలాంటి లక్షణాలన్నీ గమనిస్తే ముందుగా డాక్టర్స్‌ని సంప్రదిస్తే వారు మిమ్మల్ని పరీక్షించి ఏ సమస్య ఉందో క్లియర్‌గా చెప్పి సమస్య ముదరకుండా ఉంటుంది. కాబట్టి ముందుగానే డాక్టర్స్‌ని సంప్రదించండి.

# పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే ఇలా చేయండి..








మనలో చాలా మంది పిండి తీసుకొచ్చి పెడతారు. అయితే, ఆ పిండికి పురుగు పట్టకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి. గోధుమపిండి, శనగ పిండి, జొన్న పిండి ఇలా చాలా పిండి పదార్థాలను మనం వంటలకి వాడతాం. ఇలా పిండి తీసుకొచ్చినప్పుడు కొన్ని రోజులకి అందులో పురుగులు పడుతుంటాయి. వాటిని అలానే వాడలేం. అందుకే, వాటిని వండే ముందు ప్రతి సారి శుభ్రం చేసి వాడుకోవాలి. అలా కాకుండా ఉండాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

జల్లెడ పట్టాలి..ముందుగా పిండిని వాడేటప్పుడు కచ్చితంగా జల్లెడ పట్టాలి. చిన్న సైజ్ ఉన్న జల్లెడతో జల్లించాలి. అప్పుడే అందులో ఉన్న కీటకాలు అన్ని పోతాయి. కాబట్టి, కచ్చితంగా జల్లెడ పెట్టాలి.

ఎండలో పెట్టడం.. మీరు ఈ పిండి పదార్థాలను ఎండలో పెట్టాలి. అప్పుడే అందులోనే చాలా పురుగులు బయటికొచ్చేస్తాయి. అయితే, వీటిని బయట పెట్టినప్పుడు ఎలాంటి క్రిములు రాకుండా చూసుకోవాలి.

ఫ్రిజ్‌లో.. మనం వాడే పిండిని ఎంత కావాలో తీసుకుని మిగతా పిండిని గాలి చొరబడని బ్యాగ్స్, డబ్బాల్లో పెట్టి ఫ్రీజర్‌లో పెట్టండి. దీని వల్ల అందులోకి పురుగు పట్టకుండా ఉంటాయి. అందులో పురుగులు ఉన్నా చనిపోతాయి. దీనిని జల్లెడ పడితే ఆ పురుగులు బయటికొచ్చేస్తాయి. పిండిని ఎప్పుడు గాలి చొరబడని డబ్బాలో పెట్టి స్టోర్ చేయాలి. అందులో బిర్యానీ ఆకులు, లవంగాలు పెట్టి స్టోర్ పెట్టొచ్చు.అదే విధంగా, ఎప్పటికప్పుడు అందులో వంట గదిలోని షెల్ఫ్‌లను క్లీన్ చేయండి.ఆఫర్‌లో వస్తుంది కదా అని ఎక్కువగా కొనకుండా తక్కువగా కొని వాడండి. ఎక్కువ రోజులు వాడకపోతే ఫ్రిజ్‌లో స్టోర్ చేయండి.

# నిద్రపోతూ కూడా.. బరువు తగ్గొచ్చు..!






వ్యాయమం చేసి చెమటి చిందించి, కఠినమైన డైట్ ఫాలో అవుతూ, కేలరీలు తక్కువగా తీసుకుంటే మాత్రమే బరువు తగ్గుతామని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అయితే, ప్రశాంతంగా నిద్రపోతూ కూడా బరువు తగ్గొచ్చని నిపుణులు అంటున్నారు. వెయిట్ లాస్ అవ్వడానికి హెల్తీ లైఫ్ స్టైల్, వ్యాయామం వంటి పద్ధతులు సహాయపడినప్పటికీ... శరీరంలోని అదనపు కొవ్వు కరిగించడానికి నిద్ర కూడా తోడ్పడుతుందని నిపుణులు అధ్యయనాలు సూచిస్తున్నారు. సాల్క్ ఇన్‌స్టిట్యూట్‌లో నిర్వహించిన ఓ అధ్యయనం ప్రకారం ఇది స్పష్టమైంది. ఈ అధ్యయనంలో శాస్త్రవేత్తలు.. రోజుకు 14 గంటలు మేల్కొనే వ్యక్తులను 11 గంటలు మాత్రమే నిద్రపోవాలని సలహా ఇచ్చారు. 16 వారాల తర్వాత, వీ బరువులో 4 శాతం తగ్గినట్లు గుర్తించారు.


రాత్రిపూట.. తిండికి బాయ్ చెప్పొచ్చు.. మీరు పనిలో పడి, ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ అర్ధరాత్రి వరకూ మెలకువగా ఉంటున్నారా..? ఈ అలవాటు మీ సిర్కాడియన్ రిథమ్ లేదా శరీర – గడియారానికి భంగం కలిగిస్తుంది. ఇది, మన ఆకలి పెంచే గ్రెలిన్ హార్మోన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం జరిపిన ఒక అధ్యయనంలో ఇది తేలింది. ఉదయం 4 గంటల నుంచి 8 గంటల వరకూ నిద్రపోయే వారు రాత్రి 11 నుండి ఉదయం 8 గంటల వరకు నిద్రపోయే సబ్జెక్ట్స్ కంటే 550 కేలరీలు ఎక్కువగా తీసుకుంటున్నట్లు గుర్తించారు.

నిద్రపోతున్నప్పుడు క్యాలరీలు బర్న్ అవుతాయి.. మన నిద్రలోనూ శరీరం శక్తిని ఖర్చు చేస్తుంది, కేలరీలను బర్న్ చేస్తుంది. నిద్రలో, ఒక వ్యక్తి గంటకు 65 కేలరీలు బర్న్ చేస్తాడు. అంటే 8 గంటల నిద్రలో 500కి పైగా కేలరీలు బర్న్ అవుతాయి. మీరు ఆ సమయాన్ని టీవీ చూస్తూ గడిపినట్లయితే, మీరు దాదాపు అదే మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. కానీ అలసిపోయిన్లు, శక్తి తగ్గినట్లు అనిపిస్తూ ఉంటుంది. చికాగో విశ్వవిద్యాలయం అధ్యయనం ప్రకారం, ప్రజలు బాగా విశ్రాంతి తీసుకుంటే కొవ్వు తగ్గుతుంది.

బాగా షాప్ చేస్తారు, తక్కువ తింటారు.. ఒబేసిటీ ఆనే మ్యాగజైన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, షాపింగ్‌కు వెళ్లినప్పుడు.. తక్కువ సేపు నిద్రపోయిన వారు.. ఎక్కువసేపు నిద్రపోయిన వారి కంటే.. 1300 ఎక్స్‌ట్రా కేలరీ ఫుడ్స్ కొన్నట్లు గుర్తించింది. ఇదొక్కటే కాదు, బాగా విశ్రాంతి తీసుకునే వ్యక్తులు తక్కువ నిద్రపోయే సబ్జెక్టుల కంటే కనీసం 35 కేలరీలు తక్కువగా ఉండే చిన్న పోర్షన్ పరిమాణాలను తినాలని ఎంచుకున్నారని మరొక ఆసక్తికరమైన పరిశోధన సూచించింది.

ఒత్తిడి తగ్గుతుంది.. ప్రశాంతమైన నిద్ర.. నిద్ర మీ వెంట్రోమీడియల్ ప్రిఫ్రంటల్ కార్టెక్స్‌ను నియంత్రించడానికి సహాయపడుతుంది. ఇది మీ ఒత్తిడి తగ్గించడానికి, మెదడు పనితీరు మెరుగుపరచడానికి సహాయపడుతుంది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ నేతృత్వంలోని పరిశోధన ప్రకారం, నిద్ర లేమి ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్‌ను ప్రేరేపిస్తుంది, ఇది నేరుగా మన కొవ్వు నిల్వను పెంచుతుంది, ఇది అధిక బరువుకు కారణం అవుతుంది.

# బరువు తగ్గడానికి ఏది మంచిది..








వాకింగ్, యోగా.. బరువు తగ్గడానికి ఏది మంచిది.. వర్కౌట్ చేయడం ఇష్టం లేని వారు ఈజీగా చేసే వర్కౌట్స్‌లో వాకింగ్, యోగా కూడా ఉన్నాయి. వీటి వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిలో బరువు తగ్గడానికి ఏది హెల్ప్ చేస్తాయో వారి ప్రాధాన్యతలు, ఫిట్‌నెస్ స్థాయిలు, మొత్తం గోల్స్‌తో సహా వివిధ అంశాలపై ఆధారపడి ఉంటాయి.

వాకింగ్.. వాకింగ్ అనేది చాలా ఈజీగా చేసే వర్కౌట్. ఇది హృదయ స్పందన రేటుని పెంచే మంచి ఏరోబిక్ వర్కౌట్, దీని వల్ల కొవ్వు కరుగుతుంది. బరువు తగ్గడానికి ఇది హెల్ప్ చేస్తుంది. బరువు తగ్గేందుకు బ్రిస్క్ వాకింగ్ ఎఫెక్టివ్‌గా ఉంటుంది. ఇది అన్ని వయసుల వారికి చాలా మంచిది. ఆరుబయట నడిస్తే రీఫ్రెషింగ్‌గా ఉంటుంది. మానసికంగా చాలా మంచిది. ఒత్తిడి తగ్గుతుంది. దీంతో బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

యోగాతో బెనిఫిట్స్... బరువు తగ్గడంలో యోగా హెల్ప్ చేస్తుంది. అనేక భంగిమలు, శ్వాస పద్ధతులు సంపూర్ణంగా హెల్ప్ చేస్తాయి. ఇది బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. మంచి ఆసనాలు బలాన్ని పెంచి హృదయ స్పందన రేటుని పెంచుతాయి. కేలరీలను బర్న్ చేస్తాయి. బరువు తగ్గుతుంది.

ఏది ఎక్కువ కేలరీలను బర్న్ చేస్తుంది. కేలరీలను బర్న్ చేసే యోగా ఎక్కువ కేలరీలని బర్న్ చేస్తుంది. ఫిట్‌నెస్‌కి యోగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల బలం, ఫ్లెక్సిబిలిటీ, బ్యాలెన్స్‌ని పెంచుతుంది. బరువు తగ్గించడంలో హెల్ప్ చేస్తాయి.

కండర ద్రవ్యరాశి పెరిగేకొద్దీ, శరీర జీవక్రియ పెరుగుతుంది. ఇది విశ్రాంతి సమయంలో కూడా క్యాలరీలు బర్న్ చేస్తాయి. వివిధ పోశ్చర్‌లలో కండరాల ఎంగేజ్ అయి బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

ఎక్కువగా ఏం పనిచేస్తుంది.. అయితే, లాంగ్ రన్‌లో వాకింగ్ రోజువారీ ఫిట్‌నెస్ జర్నీలో హెల్ప్ చేస్తుంది. అయితే, యోగా ఆసనాలు, ధ్యానం మనస్సు, శరీరం సరిగ్గా స్పందిచేలా చేస్తుంది. ఎక్కువ రోజులు యోగా చేస్తే చాలా లాభాలు ఉంటాయి. ఈ రెండూ కూడా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి. మన శరీరానికి ఏది మంచిదో తెలుసుకుని ఆచరించడం వల్ల బెనిఫిట్స్ ఉంటాయి.

# ఇన్వెస్టర్లను నిండా ముంచిన రిలయన్స్, ఎస్‌బీఐ షేర్లు..



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు కిందటి వారం భారీ నష్టాల్ని నమోదు చేసిన సంగతి తెలిసిందే. భారీ కరెక్షన్‌కు గురయ్యాయి. స్మాల్ క్యాప్, మిడ్ క్యాప్ స్టాక్స్ ధరలు భారీగా పెరగడం అనుమానాలకు తావిస్తుందని సెబీ ఛైర్‌పర్సన్ స్వయంగా చెప్పడం సహా ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. దీంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు. దీంతో స్టాక్ మార్కెట్లు గత వారం కరెక్షన్‌కు గురైన సంగతి తెలిసిందే.

**రిలయన్స్, ఎస్బీఐ, ఎల్ఐసీ వంటివాటి వాటానే దీంట్లో ఎక్కువ. స్టాక్ మార్కెట్లలో చాలా వరకు చిన్న, మధ్య స్థాయి కంపెనీల షేర్ల ధరలు ఇటీవలి కాలంలో బుడగల్లా పెరుగుతూ వస్తున్నాయని.. ఇది అసలే సహేతుకంగా అనిపించట్లేదని మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ ఛైర్‌పర్సన్ మాధవి పురి బచ్ కొద్దిరోజుల కింద మాట్లాడారు.**

మరోవైపు అంతకుముందు స్టాక్ మార్కెట్ సూచీలు రికార్డు గరిష్టాలకు చేరిన క్రమంలోనే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు (ప్రాఫిట్ బుకింగ్) పాల్పడ్డారు. దీంతో పలు హెవీవెయిట్ షేర్లు కిందటి వారం భారీగా పతనమయ్యాయి. ఒక్క వారం వ్యవధిలోనే ఇన్వెస్టర్లకు భారీ నష్టం వాటిల్లింది. మార్కెట్ విలువ పరంగా భారత్‌లోని టాప్ 10 కంపెనీల్లో 5 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 2.23 లక్షల కోట్లు పతనమైంది. వీటిల్లో ఎక్కువగా భారత అపర కుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎక్కువగా నష్టపోయింది. ఆ తర్వాత ప్రభుత్వ సంస్థలైన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నాయి. కిందటి వారం బెంచ్‌మార్క్ ఇండెక్స్ సెన్సెక్స్ 1.99 శాతం లేదా 1475.96 పాయింట్లు పడిపోయింది. టాప్-10 కంపెనీల్లో నష్టపోయిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, ఎల్ఐసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహా హిందుస్థాన్ యూనీలివర్ ఉన్నాయి. ఇదే సమయంలో మార్కెట్లు పతనమైనా.. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, ఐటీసీ లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్ మాత్రమే అత్యధికంగా వారం వ్యవధిలో రూ. 81,763.35 కోట్ల మార్కెట్ క్యాప్ కోల్పోయింది. అంటే ఇన్వెస్టర్లు దీంట్లో పెట్టుబడులు పెట్టి ఇంత మొత్తం నష్టపోయారన్నమాట. ప్రస్తుతం ఎంక్యాప్ రూ. 19.19 లక్షల కోట్లకు చేరింది. ఎల్ఐసీ మార్కెట్ విలువ రూ. 63 వేల కోట్లు తగ్గి.. రూ. 5.84 లక్షల కోట్లకు దిగొచ్చింది. ఇక ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 50 వేల కోట్లు పతనమై ప్రస్తుతం రూ. 6.53 లక్షల కోట్లకు చేరింది. హిందుస్థాన్ యూనీలివర్ రూ. 21 వేల కోట్లు పడిపోయి రూ. 5.46 లక్షల కోట్లకు వచ్చింది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ విలువ రూ. 6 వేల కోట్లు తగ్గి రూ. 7.57 కోట్లకు చేరింది. వీటికి భిన్నంగా టీసీఎస్ మార్కెట్ విలువ రూ. 38 వేల కోట్లు పెరిగి రూ. 15.25 లక్షల కోట్లకు ఎంక్యాప్ చేరింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ. 11 వేల కోట్లు ఎగబాకి రూ. 6.89 లక్షల కోట్లకు చేరింది. ఐటీసీ మార్కెట్ విలువ రూ. 7 వేల కోట్లు పెరిగి రూ. 5.23 లక్షల కోట్లకు చేరింది. బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ. 4 వేల కోట్లు ఎగబాకి రూ. 11.03 లక్షల కోట్లకు చేరింది.

# కాసులు కురిపించిన స్టాక్ ఇదే.. 10 వేలకు రూ. 6 లక్షల లాభం..

స్టాక్ మార్కెట్లలో దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఇచ్చే స్టాక్స్ చాలానే ఉంటాయి. ముఖ్యంగా స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేసే వారు ఆర్థిక నిపుణుల సలహా తీసుకొని పెట్టుబడులు పెడితే మంచి లాభాలు అందుకోవచ్చు. ఇక మల్టీబ్యాగర్ స్టాక్స్ ఇన్వెస్టర్లకు కాసుల పంట పండిస్తాయి. అలాంటి ఒక మల్టీబ్యాగర్ స్టాక్ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రూ. 10 వేల పెట్టుబడిని రూ. 6 లక్షలుగా మలిచింది. మీరు పెట్టుబడులు చేస్తున్నారా? దీని కోసం స్టాక్ మార్కెట్‌ను ఎంచుకుంటున్నారా? దలాల్ స్ట్రీట్‌లో ఇన్వెస్టర్ల సంపదను ఊహించని రీతిలో పెంచిన ఎన్నో స్టాక్స్ ఉన్నాయి. సరైన సమయంలో సరైన స్టాక్ ఎంచుకొని ఇన్వెస్ట్ చేస్తేనే లాంగ్ టర్మ్‌లో మంచి లాభాలు అందుకోవచ్చు. ఆర్థిక నిపుణుల దగ్గర నుంచి సలహాలు తీసుకొని పెట్టుబడులు పెడితేనే రిస్క్ లేకుండా రిటర్న్స్ పొందే అవకాశం ఉంటుంది. కొన్ని స్టాక్స్ ఇటీవల కొంతకాలంగా పనితీరు బాగాలేకపోయినా లాంగ్ టర్మ్‌లో మాత్రం అద్భుతమైన రిటర్న్స్ ఇచ్చిన షేర్లు ఎన్నో మనం గమనించొచ్చు. అలాంటి ఒక 500 స్టాక్ గురించి చూద్దాం. దీంట్లో చిన్న మొత్తంలో పెట్టుబడి లక్షలుగా మారింది. అదే గ్లాస్‌కోట్ లిమిటెడ్. వివిధ పరిశ్రమల కోసం ఈ కంపెనీ గ్లాస్ లైన్డ్ ఎక్విప్‌మెంట్ సహా ఫిల్టర్లు, డ్రైయర్లు వంటి వాటి తయారీలో నిమగ్నమై ఉంది. గత పదేళ్లలో ఈ స్టాక్ ఏకంగా 6 వేల శాతం రిటర్న్స్ ఇచ్చింది. ఈ క్రమంలో రూ. లక్ష పెట్టుబడిని ఈ షేరు రూ. 60 లక్షలు చేసింది. అదే రూ. 10 వేల పెట్టుబడితో కూడా రూ. 6 లక్షల రిటర్న్స్ రావడం విశేషం అని చెప్పొచ్చు. ఈ షేరు కొంతకాలంగా మాత్రం నెగెటివ్‌లో ట్రేడవుతోంది. మార్కెట్లో ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 441.45 వద్ద ఉండగా.. నెల వ్యవధిలో 14 శాతం తగ్గింది. 6 నెలల్లో 25 శాతం



పడిపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు చూసినట్లయితే 17 శాతానికిపైగా దిగొచ్చింది. ఏడాది కాలంలో కూడా 15 శాతం పతనమైంది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 3.01 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 698.40 కాగా.. కనిష్ట ధర రూ. 436.80 వద్ద ఉంది. ఆగ్రోకెమికల్స్, స్పెషాలిటీ కెమికల్స్, డైస్, పిగ్మెంట్స్, ఏపీఐ, ఫార్మాష్యూటికల్ ఇండస్ట్రీస్ వంటి రంగాల్లో ఈ కంపెనీ కస్టమర్లు ఉన్నారు. ఇక షేర్‌హోల్డింగ్ ప్యాటర్న్ ప్రకారం ఎక్స్చేంజీల్లో ఉన్న సమాచారం మేరకు ప్రమోటర్ల దగ్గరే అత్యధికంగా 67 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్ల వద్ద మిగతా 33 శాతం వాటా ఉంది. పబ్లిక్ షేర్ హోల్డర్లలో మ్యూచువల్ ఫండ్ల వాటా 3.9 శాతం కాగా.. ఫారెన్ ఇన్వెస్టర్ల వాటా 4 శాతంగా ఉంది. ఇక 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 11 శాతం పెరిగి రూ. 239 కోట్లుగా నమోదైంది. ఇక నికర లాభం 12 శాతం ఎగబాకి రూ. 28.7 కోట్లకు చేరింది. ప్రస్తుతానికి ఈ స్టాక్ టార్గెట్ ప్రైస్‌ను బ్రోకరేజీ సంస్థలు పెంచుతున్నాయి.

# స్పెషల్ స్కీమ్ తెచ్చిన బ్యాంక్.. వారికి అత్యధికంగా 9 శాతం వడ్డీ..



**అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి.**

కొంతకాలంగా చాలా బ్యాంకులు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు ఎక్కువ వడ్డీ అందిస్తుంటే.. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా ఎక్కువ వడ్డీనే ఆఫర్ చేస్తుండటం గమనించొచ్చు. ఇప్పుడు ఒక స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ స్పెషల్ డిపాజిట్ తీసుకురాగా.. దీనిపైనే అధిక వడ్డీ వస్తోంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2022 మార్చి నుంచి 2023 మే వరకు దాదాపు సంవత్సర కాలంలోనే రెపో రేట్లను భారీగా పెంచుకుంటూ పోయింది. అధిక ద్రవ్యోల్బణం నుంచి తప్పించుకు నేందుకు, ఆర్థిక మాంద్యం దరిచేరకుండా చూసేందుకు రెపో రేటును 4 శాతం నుంచి ఏకంగా 250 బేసిస్ పాయింట్లు పెంచి 6.50 శాతానికి చేర్చింది. దీంతో చాలా బ్యాంకులు కూడా లోన్ వడ్డీ రేట్లు పెంచి ఇదే సమయంలో డిపాజిట్లపైనే అధిక వడ్డీ ఆఫర్ చేశాయి. ఇంకొన్ని బ్యాంకులు కస్టమర్లను ఆకర్షించేందుకు లిమిటెడ్ పీరియడ్ ఆఫర్ కింద అధిక వడ్డీ రేటుతో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని కూడా ప్రారంభిం చాయి. ఇక ఇప్పుడు ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒకటి స్పెషల్ ఎఫ్‌డీ తీసుకొచ్చింది. దీని వివరాలు చూద్దాం. ఇతర బ్యాంకులతో పోల్చి చూస్తే స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు పై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తాయి. ఇంకా స్పెషల్ స్కీమ్స్‌పై అంతకుమించి వడ్డీ పొందొచ్చు. మరోవైపు సాధారణ ప్రజలతో పోలిస్తే సీనియర్ సిటిజెన్లకు ఎక్కువ వడ్డీ వస్తుంది. చాలా బ్యాంకుల్లో ఇది వారితో పోలిస్తే 50 బేసిస్ పాయింట్లు ఎక్కువే ఉంటుంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 15 నెలల కాలపరిమితితో ఒక ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం వడ్డీ అందిస్తుండగా.. అదే సీనియర్ సిటిజెన్లకు అయితే మరో 50 బేసిస్ పాయింట్లు ఎక్కువ చేసి 9 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు బ్యాంక్ తాజాగా అధికారిక ప్రకటనలో వెల్లడించింది. రూ. 2 కోట్ల లోపు డిపాజిట్లపై ఇది వర్తిస్తుంది. స్వల్పకాలంలో డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆశించే వారి కోసం ఈ స్కీమ్ తీసుకొచ్చినట్లు బ్యాంక్ స్పష్టం చేసింది.

రూ. లక్ష డిపాజిట్ చేస్తే..

ఇక 15 నెలల వ్యవధిపై రూ. లక్ష డిపాజిట్ చేస్తే రెగ్యులర్ సిటిజెన్లకు 8.50 శాతం వడ్డీ రేటు ప్రకారం రూ. 10,253 వడ్డీ పొందుతారు. మొత్తం చేతికి 15 నెలల్లో రూ. 1,10,253 వస్తుంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే.. 9 శాతం వడ్డీ ప్రకారం 15 నెలల్లో రూ. లక్ష డిపాజిట్‌పై రూ. 10,853 వడ్డీ అందుతుంది. చేతికి మొత్తం రూ. 1,10,853 వస్తుంది. ప్లాటినా డిపాజిట్‌పై సీనియర్ సిటిజెన్లకు 9.20 శాతం వడ్డీ కింద రూ. 11,093 వడ్డీ వస్తుంది. 15 నెలల్లోనే లక్ష డిపాజిట్‌ను రూ. 1,11,093 చేసింది.

# యువరాణి కేట్ మిడిల్టన్ అదృశ్యం..



బ్రిటన్ యువరాజు విలియం సతీమణి, ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కేట్ మిడిల్టన్ కొద్దిరోజులుగా బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. దాంతో ఆమె చుట్టూ ఎన్నో కథనాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో ఆ ఊహాగానాలు మరింత బలపడ్డాయి. ఈ క్రమంలో విలియం వివాహేతర సంబంధంపై కథనాలు వైరల్‌గా మారాయి. కథనాల ప్రకారం.. బ్రిటన్ రాజవర్గాలతో అత్యంత సన్నిహిత సంబంధాలున్న కుటుంబంలో జన్మించిన సారా రోజ్ హాంఢ్బరీతో అఫైర్ పెట్టుకున్నారు. బ్రిటన్ రాజకుటుంబంలో జరుగుతున్న పరిణామాలు వారి అభిమానులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. గత కొద్ది రోజులుగా యువరాణి కేట్ మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించడం లేదు. ఆమె అదృశ్యంపై రోజుకో ప్రచారం తెరపైకి వస్తోంది. పొత్తి కడుపులో సమస్యకు శస్త్రచికిత్స చేయించుకున్నారని ప్రిన్స్ అండ్ ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ కార్యాలయం జనవరిలో ప్రకటించింది. ప్రస్తుతం ఆమె విశ్రాంతి తీసుకుంటున్నారని, త్వరలోనే విధుల్లో పాల్గొంటారని తెలిపింది. కానీ, ఆమె బాహ్య ప్రపంచానికి కనిపించకపోవడంతో ఆమె కోమాలో ఉన్నారని, మరొకరితో యువరాజు విలియం ప్రేమాయణం నడుపుతుండటమే అందుకు కారణమని.. ఇలా అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కెన్సింగ్టన్ ప్యాలెస్ విడుదల చేసిన ఎడిటెడ్ ఫొటోతో అవి మరింత తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో లండన్‌లోని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన న్యూయార్క్ పోస్ట్ సంచలన కథనాన్ని ప్రచురించింది. ఆ కథనం ప్రకారం.. కేట్ మిడిల్టన్ వ్యవహారాలను చక్కబెట్టే చాలా మంది సీనియర్ సిబ్బందికి కొన్ని రోజులుగా ఆమె వివరాలేమీ తెలియడం లేదు. వాళ్లెవరూ ఇటీవల ఆమెను చూసిన, మాట్లాడిన సందర్భాలు లేవు. కెన్సింగ్టన్ ప్యాలెస్ ప్రకటన వచ్చే వరకు ఆమె సర్జరీ గురించీ వారికి తెలియదు. అసలేం జరుగుతుందో కొంత మందికి మాత్రమే తెలుసు. వారు మాత్రం నోరు విప్పడం లేదని, దీంతో అంతా అయోమయంగా ఉందని.. ఆందోళనకు గురిచేస్తోందని వారు అన్నట్టు న్యూయార్క్ పోస్ట్ కథనం తెలిపింది. కింగ్ ఛార్లెస్, ఆయన సతీమణి క్యామిల్లా మాత్రమే కేట్‌ను కలుస్తున్నా రని, ఆమె ఆరోగ్య పరిస్థితిని చాలా రహస్యంగా ఉంచుతున్నారని చెప్పినట్టు పేర్కొంది. మరోవైపు, ఆమె త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని అధికారిక వర్గాల ద్వారా తమకు సమాచారం ఉందని 'ది సండే టైమ్స్' వెల్లడించింది. ఆ సమయంలోనే తన ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను ఆమె పంచుకునే అవకాశం ఉందని తెలిపింది. రాజకుటుంబం త్వరలో ఆమె ఫొటోను కూడా విడుదల చేయనున్నట్లు తెలు స్తోందని పేర్కొంది. తన విషయంలో వస్తున్న వదంతులు, ఊహాగానాలను పట్టించుకోకుండా ప్రస్తుతం కోలుకోవడానికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పింది. కేట్ లేదా విలియం తన వైద్య రికార్డులను బయటపెట్టాలనుకోవడం లేదని తెలిపింది.

# క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కి డ్యాన్స్ ఇరగదీసిన టీచర్..

తమ టీచర్ పుట్టిన రోజు కావడంతో పిల్లలు ఆమెను సర్‌ప్రైజ్ చేశారు. వేడుకలను నిర్వహించడంతో ఆమె చాలా సంతోషించింది. ఈ ఆనందంలో ఓ పాటకు పాదం కదిపింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తరగతి గదిలో ఓ టీచర్ ఐటమ్ సాంగ్‌కు డాన్స్ ఇరగదీసింది. టీచర్ డ్యాన్సు చేస్తుంటే.. విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఆమెను ప్రోత్సహిస్తున్న ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను చూసిన నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ సినిమా బంటీ ఔర్ బబ్లీలో ఐశ్వర్య రాయ్ డ్యాన్సుచేసిన 'కజ్‌రారే' పాటకు టీచర్ నృత్యం చేస్తుండగా విద్యార్థులు ఆమెను ప్రోత్సహిస్తున్నారు. మధ్యలో ఆమె ఓ విద్యార్థి నుంచి ఎర్రటి దుపట్టాను తీసుకొని మరింత హుషారుగా డాన్స్ చేశారు. క్లాసులో పిల్లలు తమ టీచర్ పుట్టినరోజు జరుపుతున్న సందర్భంగా ఆమె ఈ నృత్యం చేసినట్లు తెలుస్తోంది. క్లాస్‌రూమ్ లోని బ్లాక్‌బోర్డ్‌పై 'హ్యాపీ బర్త్‌డే రష్మీ మేడమ్' అని రాసి ఉన్నట్లుగా వీడియోలో కనిపిస్తుంది. ఈ వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయడంతో నెటిజన్లు మాత్రం భిన్నంగా స్పందిస్తున్నారు. ఓ నెటిజన్ స్పందిస్తూ 'సంప్రదాయాలు, విలువలకు ప్రాధాన్యమిచ్చే మన దేశంలో టీచర్ ఇలా క్లాస్ రూమ్‌లో ఐటమ్ సాంగ్‌కు డాన్స్ చేయడం సరికాదు' అని పోస్ట్ పెట్టాడు. మరొకరు మాత్రం ఇతరులు సంతోషంగా ఉంటే కొందరు చూడలేరని, ఆమె ఆనందంలో డ్యాన్స్ చేస్తుంది.. టీచర్ అయినంత మాత్రాన ఆమెకు డ్యాన్స్ చేసే అర్హత లేదా? అమ్మాయిలు చేసే ప్రతీ పనికి తీర్పులు ఇవ్వడమే ఇక్కడి వారి పని' అని మండిపడ్డారు. మరికొందరు స్పందిస్తూ ప్రజలు విశాల భావంతో ఉండాలని అభిప్రాయపడ్డారు. 2023 డిసెంబర్‌లో ప్రముఖ గజల్ పాట గులాబీ షరారాపై టీచర్ కాజల్ అసుదానీ తన విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న వీడియో వైరల్ అయింది.

# 58 ఏళ్ల వయసులో బిడ్డకు జన్మనిచ్చిన సిద్ధూ మూసేవాలా తల్లి

కాంగ్రెస్ నాయకుడు, పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా 2022 మే 29న హత్యకు గురయ్యాడు. ముఠాల మధ్య జరిగిన ఆధిపత్య పోరే ఆయన హత్యకు కారణమైనట్టు పోలీసుల విచారణలో వెల్లడయ్యింది. అయితే, అప్పట్లో ఈ హత్య దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. పెద్ద ఎత్తున సిద్ధూ మద్దతుదారులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపారు. అయితే, ఒక్కడే కొడుకు కావడంతో మూసేవాలా తల్లిదండ్రులు.. ఎంతో కలత చెందారు. మళ్లీ తమ కొడుకు పట్టాలని కోరుకున్నారు. దాదాపు రెండేళ్ల కిందట దుండుగులు జరిపిన కాల్పుల్లో పంజాబీ గాయకుడు, కాంగ్రెస్ నేత సిద్ధూ మూసేవాలా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి కారులో వెళుతున్న సిద్ధూపై ప్రత్యర్థులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో సిద్ధూ అక్కడికక్కడే చనిపోయాడు. పంజాబ్‌తో పాటు దేశ విదేశాల్లో అభిమానులను సంపాదించుకున్న గాయకుడి హత్య అప్పట్లో సంచలనం సృష్టించింది. ఆయన అభిమానులు వీధుల్లోకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టి.. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సిద్ధూ మూసేవాలా అలియాస్ శుభ్ దీప్ సింగ్ మళ్లీ పుట్టాడు. అవును 58ఏళ్ల వయసులో అతడి తల్లి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఒక్కగానొక్క కొడుకు హత్యకు గురవడంతో సిద్ధూ తల్లి 58 ఏళ్ల చరణ్ కౌర్ సాహసం చేశారు. ఐవీఎఫ్ ద్వారా గర్భం దాల్చి.. బిడ్డను కన్నారు. ఈ విషయాన్ని సిద్ధూ తండ్రి బాల్కౌర్ సింగ్.. సోషల్ మీడియాలో




తెలియజేశారు. ఒడిలో పసికందుతో బాల్కౌర్ సింగ్ పోస్టు చేసిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దేవుడి దయ, సిద్ధూ అభిమానుల ఆశీస్సులు, శ్రేయోభిలాషుల దీవెనలతో తమకు కొడుకు పుట్టాడని తన ఇన్ స్టాలో పోస్ట్ చేశారు. తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని వెల్లడించారు. సిద్ధూ మూసేవాలా ఫొటో పక్కన ఒడిలో బాబుతో ఉన్న ఈ ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. దీనిపై సిద్ధూ అభిమానులు స్పందిస్తూ సంతోషంగా కామెంట్లు పెడుతున్నారు. సిద్ధూ భాయ్ మళ్లీ వచ్చాడంటూ సంబరపడిపోతున్నారు. ఇక, సిద్ధూ మూసేవాలా హత్య వెనుక కెనడాకు చెందిన గ్యాంగ్‌స్టర్ ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ముఠాల మధ్య ఉన్న శత్రుత్వమే దీనికి కారణమని పేర్కొన్నారు. గన్ కల్చర్, వివాదాస్పద సాహిత్యం, మతపరమైన మనోభావాలను కించపరచడం వంటి విమర్శలను సిద్ధూ ఎదుర్కొన్నాడు, ముఖ్యంగా సిక్కుల్లో గౌరవనీయమైన వ్యక్తి మై భాగో గురించి చేసిన వ్యాఖ్యలతో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొన్నారు.

# గుజరాత్ యూనివర్సిటీలో మూక దాడి..

గుజరాత్ విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి విదేశీ విద్యార్థులపై ఓ గుంపు దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలు కాగా.. వీరిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. దాడి ఘటనపై గుజరాత్ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఆ రాష్ట్ర హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రంజాన్ కావడంతో యూనివర్సిటీలో మసీదు లేకపోవడం వల్ల వీరంతా ఓ చోట చేరి నమాజ్ చేసుకుంటున్నారు. గుజరాత్ విశ్వవిద్యాలయంలోని హస్టల్‌లో మూక దాడి చోటుచేసుకుంది. ఈ దాడిలో ఐదుగురు విదేశీ విద్యార్థులు గాయపడ్డారు. శనివారం రాత్రి ఆఫ్రికా దేశాలు, అఫ్గనిస్థాన్‌బీ ఉజ్బెకిస్థాన్ చెందిన విద్యార్థులు నమాజ్ చేస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఘటనపై స్పందించిన గుజరాత్ హోం మంత్రి హర్ష్ సంఘ్వీ.. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడారు. దర్యాప్తు పారదర్శకంగా సాగాలని, వీలైనంత త్వరగా నిందితులను అరెస్ట్ చేయాలని సూచించారు. అఫ్గన్ విద్యార్థి ఒకరు మాట్లాడుతూ... యూనివర్సిటీ ప్రాంగణంలో మసీదు లేకపోవడంతో హస్టల్‌లో మేమంతా చేరి నమాజ్ చేసుకుంటున్నామని చెప్పాడు. ఇంతలోనే కర్రలు, కత్తులతో ఓ గుంపు మాపై దాడి చేసి, ధ్వంసం చేసిందని ఆరోపించాడు. హాస్టల్ వద్ద సెక్యూరిటీ ఆ గుంపును ఆపడానికి ప్రయత్నించి విఫలమయ్యారని తెలిపాడు. హాస్టల్‌లో నమాజ్ చేసుకోడానికి ఎవరు అనుమతించారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ముస్లింలకు వ్యతిరేకంగా నినాదాలు చేసినట్టు చెప్పారు.' గదుల్లో ఉన్నవారిపై దాడిచేసి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, బైక్‌లను ధ్వంసం చేశారు' అని మరో విద్యార్థి వాపోయాడు. ఈ ఘటనలో మొత్తం ఐదుగురు విదేశీ విద్యార్థులకు గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరు ఆఫ్రికా దేశీయులు, అఫ్గన్, శ్రీలంక, తుర్కిమెనిస్థాన్ నుంచి ఒక్కొక్కరు ఉన్నారు. ఘటన జరిగిన అరగంట తర్వాత పోలీసులు వచ్చారని, వారిని చూసి అల్లరి మూక పారిపోయిందన్నారు. గాయపడిన విద్యార్థులను చికిత్స కోసం ఆస్పత్రిలో చేర్పించి, ఆయా దేశాల రాయబార కార్యాలయాలకు సమాచారం ఇచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ధ్వంసమైన బైక్‌లు, ల్యాప్‌టాప్‌లు, చిందరవందరగా ఉన్న గదులు వీడియోల్లో కనిపిస్తోంది. అంతేకాదు, విదేశీ విద్యార్థులపై కొందరు రాళ్లు రువ్వుతూ, నోటికొచ్చినట్టు బూతులు మాట్లాడుతున్నారు. భయపడిపోతున్న విదేశీ విద్యార్థులు.. ఇది ఆమోదయోగ్యం కాదని భయంతో పరుగులు పెడుతుండటం వీడియోల్లో రికార్డయ్యింది. ఈ ఘటనపై హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మండిపడ్డారు.

ఈ ఘటనపై ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. 'ఇది చాలా సిగ్గుచేటు.. ముస్లింలు తమ మతాన్ని శాంతియుతంగా ఆచరించినప్పుడే మీ భక్తి, మతపరమైన నినాదాలు బయటకు వస్తాయి. ముస్లింలను చూడగానే మీకు చెప్పలేనంత కోపం వచ్చినప్పుడు. సామూహిక రాడికలైజేషన్ కాకపోతే ఇది ఏమిటి? ఇది అమిత్ షా.. నరేంద్ర మోదీ సొంత రాష్ట్రంలో జరిగింది.. బలమైన సందేశం పంపడానికి వారు జోక్యం చేసుకుంటారా? నాకు ఊపిరి ఆడటం లేదు..ముస్లింల పట్ల వ్యతిరేకత, ద్వేషం భారతదేశం సద్భావనను నాశనం చేస్తోంది' అని ఆయన ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టారు.




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷–రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.





# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

**దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన**

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్
హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్...

ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు

# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ





యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు. తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు. ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి ముందు గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు. మరి ఇందులో ఎంత నిజముంది అనేది తెలియాల్సి ఉంది.




# జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు. నా తండ్రి విజయేంద్రప్రసాద్ నాతో మాట్లాడుతూ.. 'టెన్షన్ పడకు. అంతా హనుమ చూసుకుంటాడు. వెనకుండి నడిపిస్తాడు' అన్నారు. కానీ, సాంకేతిక లోపం కారణంగా ఈవెంట్ ఆగినపుడు ఇలాగేనా నడిపించేది అని కోపం వచ్చింది. నా భార్య రమాకు హనుమాన్ అంటే చాలా ఇష్టం. కానీ, ఎందుకిలా అయిందని నాకు కోపం వచ్చింది' అని అన్నారు. ఇదిలా ఉండగా మరో చిక్కులో ఇరుక్కున్నారు రాజమౌళి. హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు వివాదం కొనసాగుతుండగా 'వారణాసి' టైటిల్ పై ఫిల్మ్‌చాంబర్‌లో మరో నిర్మాత ఫిర్యాదు చేశారు. ఈ టైటిల్ తాను


# 'హిట్ 3' దొంగ సొంత టీమ్‌లో లేడు..



ఐబొమ్మ రవి హ్యాకింగ్ స్కెచ్! 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి 18 గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. 'ఐబొమ్మ' రవి అరెస్ట్ తర్వాత, అతని పైరసీ సామ్రాజ్యం గురించి ఒక్కొక్కటిగా షాకింగ్ విషయాలు బయటకు వస్తున్నాయి. ఇండస్ట్రీకి వందల కోట్లు నష్టం కలిగించాడని పోలీసులు చెబుతున్నా, అసలు ఇతను ఈ పైరసీని ఎలా నడిపించాడనేది పెద్ద మిస్టరీ. అయితే, నాని 'హిట్ 3' సినిమా విషయంలో జరిగిన ఒక సంఘటన, రవి టెక్నిక్ ఎంత డేంజరస్‌గా ఉందో బయటపెట్టింది. 'హిట్ 3' సినిమా థియేటర్లలోకి రావడానికి కొన్ని గంటల ముందే, ఆ సినిమా 'ఒరిజినల్ ఫిల్మ్ క్వాలిటీ'తో ఐబొమ్మలో ప్రత్యక్షమైంది. ఇది చూసి ఇండస్ట్రీ మొత్తం, ముఖ్యంగా నాని ప్రొడక్షన్ హౌస్ షాక్ అయింది. సినిమా ఇంకా థియేటర్లకే రాలేదు, ఓటీటీకి అసలే ఇవ్వలేదు.. మరి ఇంత క్లియర్ ప్రింట్, అదీ ఒరిజినల్ క్వాలిటీతో ఎలా బయటకు వెళ్లింది? అనే ప్రశ్న ఇండస్ట్రీలో అప్పట్లో బాగా వైరల్ అయ్యింది- చెట్టు పేరు ఆరంభం వరకే! సహజంగా ఇలా జరిగినప్పుడు, అందరి వేళ్లూ ప్రొడక్షన్ టీమ్ వైపే చూపిస్తాయి.

# ప్రకృతి అందాల నడుమ అందాల నేహా

'చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు.చిరుత' సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన నేహా శర్మ తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు దక్కించుకుంటుందని అంతా భావించారు. చిరుత సినిమా హిట్ కావడంతో బ్యాక్ టు బ్యాక్ పెద్ద హీరోల సినిమా ఆఫర్లు వస్తాయి అనుకున్నారు. కానీ నేహా శర్మ తప్పుడు అడుగుల కారణంగా కెరీర్ మొత్తం తలకిందులు అయిందనే వారు చాలామంది ఉన్నారు. చిరుత వంటి మంచి హిట్ మూవీ తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని సినిమాలను ఎంపిక చేసుకుంటే తప్పకుండా పెద్ద సినిమా ఆఫర్లు వచ్చేవి. చిన్న సినిమాలకు ఓకే చెప్పడం, పెద్దగా ప్రాధాన్యత లేని సినిమాల్లో నటించడం వల్ల ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. టాలీవుడ్‌లోనే కాకుండా ఈమె ఇతర భాషల్లోనూ నటించింది. కానీ లక్ ఈమెకు కలిసి రాలేదు. కానీ అందంతో పాటు, ప్రతిభ ఉన్న కారణంగా ఇండస్ట్రీలో ఇప్పటికీ కొనసాగుతోంది. %జూశ్రీంశీ =ఝుం% - చెట్టు పేరు ఆరంభం వరకే! నేహా శర్మ అందాల ఆరబోత.. నేహా శర్మ ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపుగా 17 ఏళ్లు పూర్తి అవుతుంది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అవుతున్నా కూడా పాతికేళ్ల పడుచు అందం అన్నట్లుగా కనిపిస్తూ కవ్విస్తూ ఉంది.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,